THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

సిద్ధముగా నున్నవి! సిద్ధముగా నున్నవి!
హకల్ బెరీఫిన్
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 91 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 1-7-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

'నాపై, నా ప్రభుత్వంపై విశ్వాసం వుంటేనే నేనేదైనా చేయగలిగింది'

'అధికాహారోత్పత్తి సమగ్ర గ్రామాభ్యుదయ పథకంలో అంతర్భాగం కావాలి'

ప్రస్తుత పద్ధతి నిరుపయోగమని కృష్ణమాచారి కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జూన్ 29. జూనపదుల జీవితసౌఖ్యాన్ని అభివృద్ధిచేయడానికై ఒక బృహత్తరమైన పథకాన్ని తయారు చేసి, అధికాహారోత్పత్తి కార్యక్రమాన్ని అందులో అంతర్భాగంగా నిర్వహించాలని కృష్ణమాచారి కమిటీ సిఫార్సు చేసింది

అంతేగాకుండా ఈ ఆహారోత్పత్తి కార్యక్రమాన్ని ప్రస్తుత పద్ధతులలో నడిపించి ప్రయోజనం లేదనీ, దానికి ఒక నూతనరూపం ఒకనూతననామం కల్పించి సరికొత్తపద్ధతిలో ప్రవర్తింప జేయాలనీ కమిటీ అభిప్రాయపడ్డది.

ప్లానింగుకమిషన్ సభ్యులైన టి. టి కృష్ణమాచారిగారు అధ్యక్షులు గా పండిట్ కాశూరాన్ భార్గవ, డా॥ మనోమోహన్ దాస్, టి. ఎన్. సింగ్ (పార్లమెంటు సభ్యులు), డా॥ వి. కె. ఆర్. వి. రావ్, దీప్ నారాయణ్ సింగ్ ప్రభృతులు సభ్యులుగా ఏర్పాటు చేయబడిన ఈ కమిటీ భారతప్రభుత్వానికి తన నివేదికలో ఈ క్రింది విధంగా మరికొన్ని సిఫార్సులు చేసింది : అధికాహారోత్పత్తి ఉద్యమానికి "జనపదాభివృద్ధి పథకం"అని కొత్తపేరు పెట్టాలి. గ్రామీణ ప్రజల యొక్క జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేయడానికి కృషి జరగవలసిన కాలం ఈ అధికాహారోత్పత్తి ఉద్యమం ఫలప్రదం కావేరదు. జనపదాలలో ఇట్టి సర్వతోముఖమైన అభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం అవసరమైనపథకం ఒకటి తయారుచేసి, తత్కార్యక్రమ నిర్వహణకు అధికారుల సహాయాన్నే కాకుండా అనధికారుల సహాయాన్ని కూడా వినియోగించుకోవాలి. అధికాహారోత్పత్తికార్యక్రమనిర్వహణకు ప్రస్తుతం ఏర్పాటు చేయబడివున్న వ్యవస్థను, పరికొత్త పద్ధతులలో పునర్నిర్మించాలి,

ప్రతి తాలూకాలో జనపదాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతను స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు అప్పగించాలి. ఈ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుక్రింద కొంతమంది సాంకేతిక నిపుణులను సహాయోద్యోగులుగా నియమించాలి. పోతే అయిదు పదేసి గ్రామాలకు కలిపి ఒక కార్యకర్త వుంటాడు. ఈ కార్యకర్త గ్రామప్రజలకు తాలూకా అధికారులకు మధ్య అనుసంధాతిగా వ్యవహరిస్తాడు. జిల్లా మొత్తంమీద ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యత కలెక్టరుమీద వుంటుంది. ఈపనిలో ఆయనకు తోడ్పడడానికి ఆయన క్రిందకూడా కొంతమంది ప్రత్యేకోద్యోగులను నియమించాలి. రాష్ట్రమొత్తంమీద జరిగే కార్యక్రమాలను సమన్వయ పరచడానికీ, విధానాలను నిర్వచించడానికీ ప్రభుత్వస్థాయిలో ఒక కాబినెట్ కమిటీని, ఒక ప్రభుత్వోద్యోగుల కమిటీనీ పీటికితోడు ఒక అధికారుల కమిటీని నియమించాలి. ఈ కార్యక్రమ నిర్వహణలో గ్రామపంచాయితీలు బహుళ ప్రయోజన పరపతిసంఘాల యొక్క సహకారాన్నికూడా వినియోగించుకోవాలి.

(4 వ పేజి చూడుడు)

జయప్రకాశ్ నిరశనదీక్ష

వారం రోజులలో 6 పౌనుల తగ్గుదల

పూనా, జూన్ 29 : పోషణిస్తు న్నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 21 రోజుల ఉపవాసదీక్షలో మొదటి 7 రోజులు గడిచినవి. ఈ 7 రోజులలో ఆయన తూకం 5½ పౌండ్లు తగ్గింది. ఉపవాసం ప్రారంభించినప్పుడు ఆతని తూకం 140 పౌండ్లు వున్నవి. ఇప్పుడు 134½ పౌండ్లు. ఉపవాస క్లేశమువలన ఆయన వంతృప్తికరంగా తట్టుకొనగలిగారని వైద్యుల ప్రకటన తెలుపుచున్నది. వికారచిహ్నాలు యింకా కనబడలేదు. ఆయన్ను చూడడానికి మిత్రులు రాగూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

అసెంబ్లీలో విశ్వాస తీర్మాన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి రాజాజీ స్పష్టీకరణ

కష్టతరమైన కార్యకలాపం తలపెట్టినట్లు ప్రకటన : ప్రతిపక్షంవారు అరాచకం కోరుతున్నారని హెచ్చరిక

మదరాసు, జూన్ 30. "నేను ధైర్యంచేసి పెద్ద మార్పు తీసుకొని వచ్చాను. అదే ఆహారవిధానములో తీసుకొనివచ్చిన మార్పు. ఇంకా అనేక కష్టభరితమైన కార్యములు చేయవలసి వున్నది. అందులో ముఖ్యమైనది, రాష్ట్రమును సౌభాగ్యవంతం చేయడానికి ఏదోవిధంగా ధనం సంపాదించడం. ఈ పనులను సంతోషంతో చేయజాలను. నా ఎడల నా ప్రభుత్వం ఎడల సభవారికి విశ్వాసం వున్నదని తెలిస్తేగాని నేను కేంద్ర ప్రభుత్వానికి, ప్రపంచానికి సమాధానం చెప్పలేను," అని ఇవ్వాళ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి విశ్వాసప్రకటన ప్రతిపాదనపై మాట్లాడుతూ అన్నారు

నేడు ప్రశ్నోత్తరములు కాగానే అసెంబ్లీలో విశ్వాసతీర్మాన ప్రతిపాదన జరిగి దానిమీద చర్చ ప్రారంభమైంది.

సవరణల ప్రతిపాదన కూడదని స్పీకర్ రూలింగ్

ప్రారంభంలో స్పీకర్ శ్రీ శివషణ్ముగం పిళ్లై సుదీర్ఘంగా యిటువంటి తీర్మానంపై చర్చజరుగుట ఇదే ప్రథమమనీ, అందువలన యీ సందర్భములో కామన్సు పంప్రదాయాలను అనుసరిస్తామనీ అన్నారు. విశ్వాస ప్రకటన తీర్మానాలకు సవరణలు ప్రతిపాదించుటకు వీలులేదు. శ్రీ సి. వి. కె. రావు ఒక సవరణపంపారు. కాని తాను దానిని అంగీకరించటం లేదు, అనిచెప్పి సభాధ్యక్షుని ప్రతిపాదన చేయవలసిందిగ కోరారు.

శ్రీ సి. వి. కె. రావు : విశ్వాస ప్రకటన విశ్వాసరాహిత్య ప్రతిపాదనలు ఒకటేనని మీరన్నారు. కాని రెంటికీ తేడావుంది. మీరూలింగ్ సరియైనదికాదు.

స్పీకరు: నేను రూలింగ్ ఇచ్చాను. రూలింగ్‌ను శిరసా వహించవలసిందే.

తరువాత సభాధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారు "శ్రీ సి. రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగ వున్నంతవరకుపట్ల యీ సభవారువిశ్వాసము ప్రకటిస్తున్నారు," అనే ప్రతిపాదనను చేసి ముఖ్యమంత్రి రాజాజీ ముందుగ యీ విషయమై ఒక ప్రకటన చేస్తారన్నారు.

రాజాజీ ప్రకటన

శ్రీ సి. రాజగోపాలాచారి లేచి సభవారి అనుమతితో చిన్న ప్రకటన చేయదలచానని చెప్పి ఇల్లాఅన్నారు: ఈ ప్రతిపాదనకు, బడ్జెటు కార్యక్రమము మార్పుకు కారణభూతుడైన నేను మీ అనుమతితో చిన్న ప్రకటన చేయదలచాను. శాసనసభవారికి నాయందు విశ్వాసం వున్నట్లు నేను ఎందుకు తెలుసుకోదలచింది మీకు ఈ పాటికి తెలిసియే వుంటుంది. నేను అనేక క్లిష్టపరిస్థితులలో పనిచేస్తున్నాను. చాల చిక్కులతో పనిచేస్తున్నానన్నా అతిశయోక్తికాదు. సభవారి పూర్ణ ఆమోద విశ్వాసాలు లేనిదే నేనుగాని నా మంత్రులుగాని విధ్యుక్త ధర్మములను నెరవేర్చలేము. పరిస్థితులు ఎందువలన క్లిష్టమైంది ప్రజలకు తెలుసును ప్రతిపక్షం, నేను వారి విధానాలన్నింటినీ అంగీకరించినా, విధానాలనైనా వారు మార్చుకుంటారుగాని పన్ను బలపర్చ నిద్ధపడరు. వారి తీరు కావాలో నాకు తెలుసును. కోపంవస్తే వచ్చింది. వారికి కావలసింది అరాచకం.

శ్రీ విశ్వనాథంగారు, ప్రతిపక్షం అరాచకం వాంఛిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నదానికి అక్షేపణ తెలిపారు. ఆ మాటలను ముఖ్యమంత్రి ఉపసంహరించుకోవాలన్నారు.

శ్రీ సి. ఆర్ : నేను ఏమీ అపాదించలేదు. అనకూడంది అనలేదు. వారకు ఆ అభిప్రాయం వున్నందున నేను వారితో కలవలేక పోతున్నాను. వారి చర్యలను హర్షించలేక పోతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు : ముఖ్యమంత్రి ఆరోపణలు చేస్తున్నారు.

స్పీకరు: ఇది పాయింట్ ఆఫ్ ఆర్డరు కాదు. ముఖ్యమంత్రిని మాట్లాడనివ్వండి.

రాజాజీ. యువకసభ్యులు "అరాచకం" అనేమాటను అసభ్యమని అనుకుంటున్నారు. కాదు. వారివిధానం అగమ్యగోచరం అని నా అభిప్రాయం. నేను పెద్దమార్పులు తలపెట్టాను. ఆహారవిధానంలో మార్పు పెద్దమార్పు,

(2 వ పేజి చూడుడు)

ఆదాయపు పన్నువల్ల 185 కోట్ల రాబడి

51-52లో వచ్చినంతఇదివరకెన్నడూరాలేదట

న్యూఢిల్లీ, జూన్ 29. 1951-52సం॥ములో 185 కోట్ల 30 లక్షల రూపాయిల రాబడిపన్ను వసూలైంది. ఇంతమొత్తం ఎప్పుడూ వసూలుకాలేదు. గత సంవత్సరం 159 కోట్లు, దానికి క్రితం సంవత్సరం 182 కోట్ల రూపాయిలు వసూలైంది. నేడు ఇచ్చట లభ్యమైన ప్రభుత్వ లెక్కలవల్ల ఈ విషయం తెలుస్తున్నది. హెచ్చులాభాల పన్నువల్ల వ్యాపారలాభాల పన్నువల్ల వసూలవుతున్న మొత్తం క్రమేపి అదృశ్యమవుతున్న సమయమున యింత రాబడిపన్ను వసూలుకావడం గొప్ప విషయమని అంటున్నారు. ఈ రెండు పన్నుల మూలమున 1948-49 సం॥లో 36 కోట్ల రూపాయిలు వసూలయి వుండగా 1951-52 సం॥ములో 4 కోట్ల రూపాయిలు మాత్రం వసూలయింది. రాబడిపన్ను చెల్లించేవారిసంఖ్య విశేషంగా పెరిగింది. 1952 సం॥ మార్చి 31వ తేదీన పన్ను చెల్లించేవారిసంఖ్య 5,40,002 గా వుండెను పన్ను చెల్లించేవారిలో మొదటి రెండు తరగతులవారిసంఖ్య అనగా 25 వేల రూపాయిలు, అంతకుపైగా ఆదాయం మీదను 10 వేల రూపాయిలనుండి 25,000 రూపాయిలవరకు వున్న ఆదాయంమీదను పన్ను చెల్లించేవారి సంఖ్య విశేషంగా పెరిగింది. ముఖ్యంగా వీరిమూలమునే పన్ను విశేషంగా వసూలవుతున్నది. వీరిసంఖ్య 1948 సం॥పు సంఖ్య కంటె 100 కి 63 వంతులు హెచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో 11,59,616 ఎస్సెస్ మెంట్లను పరిష్కరించారు. ఆ క్రితం సంవత్సరం 8½ లక్షలు, ఆక్రితం సంవత్సరం 7 కోట్ల 20 లక్షల ఎస్సెస్ మెంట్లను మాత్రమే పరిష్కారం చేశారు. జరూరు వసూళ్ళు సంతృప్తికరంగా జరిగి నప్పటికి బకాయి పన్ను వసూళ్ళు మాత్రం సంతృప్తికరంగా లేదు. 152 కోట్ల బకాయిపన్నుతో సంవత్సరం ప్రారంభమైంది. దీనిలో 100 కి 1 వంతు మాత్రమే వసూలయింది. మొత్తం 185 కోట్ల 80 లక్షల రూపాయల పన్ను వసూలు చేయడానికి అయిన ఖర్చు 2 కోట్ల 26 లక్షల రూపాయలు అనగా 100 కి 1.44 వంతులు 1950-51 సం॥ములో 175 కోట్ల 68 లక్షల పన్ను వసూలు చేయడానికి 2కోట్ల 44లక్షలు ఖర్చయింది ఇది 100 కి 1 30 వంతులు పన్ను వసూలు చేయడానికి 1951-52 సం॥ములో అంతక్రితం సంవత్సరం కంటె హెచ్చు ఖర్చు అయినప్పటికి 1938-39 1941-42 సం॥రాల ఖర్చు కంటె చాలా తక్కువ. ఈ సంవత్సరంలో అపశాఖపు కేసులు 6360 నుండి 5718 వరకు తగ్గాయి. ఈ సంవత్సరం ముజరాయిత్వవలసిన బాకీల చెల్లింపు గూడా హెచ్చింది. క్రితం సంవత్సరం ముజరా యిచ్చింది. 18 కోట్ల 39 లక్షలయి వుండగా ఈ సంవత్సరం 20 కోట్ల 16 లక్షలు ముజరా యిచ్చారు. ఈ సంవత్సరం అస్సెస్ మెంట్లపై అపీళ్ళ సంఖ్య 74,140 ఇదిగూడా యిదివరకు కంటె కొంచెం మెరుగుగానే వుంది.

తూర్పు బెంగాలులో హిందువుల స్థితి

ముఖ్యమంత్రి నూరుల్ అమీన్ ప్రకటన

లాహోరు, జూన్ 30. తూర్పు పాకిస్థాన్‌లో హిందువులను నానాయిబ్బందుల పాలు చేస్తున్నారనే వార్తలు-నెహ్రూ - లియాకతాలీ ఒప్పందానికి విరుద్ధంగా చేస్తున్నారనే వార్తలు అబద్ధమని తూ. బెంగాల్ ముఖ్యమంత్రి నూరుల్ అమీన్ నేడు ఇక్కడ ప్రతికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు. తూ. పాకిస్థాన్‌లో ఈ ఒప్పందాన్ని గౌరవిస్తున్నాము. హిందువులు భారత దేశానికి వలస వెళ్లడం లేదు. వాస్తవతః వారు తూ. బెంగాలుకు తిరిగి వస్తున్నారు అని నూరుల్ అమీన్ అన్నారు.

తూ. బెంగాలులో క్షామం విషయమై ప్రస్తావిస్తూ ఖుల్నా జిల్లా క్షామబాధితుల సహాయానికై ప్రభుత్వం 2 కోట్ల రూపాయల ఖర్చుపెట్టిందని ముఖ్య మంత్రి అన్నారు. నాటి యా గల్లీలో జరిగే పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ప్రాతిపదిక మూడ్రాల సంఘ సభికు చెళ్లుతూ నూరుల అమీన్ త్రోవలో నిన్న యిక్కడ ఆగారు.

బస్సు రేట్ల హెచ్చింపు

సిటీ ట్రాన్స్‌పోర్టుకు వర్తించదని మంత్రి సూచన

మద్రాసు, జూన్ 30 : ఈ నెల 8 సాయంత్రం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో రవాణా శాఖామాత్యులు డాక్టర్ యం. కృష్ణరావుగారు ఒక ప్రశ్నకు సమాధానంగా బస్సురేట్లు పెంచేబిల్లు కౌన్సిల్‌లో ఇంకా రాలేదనీ, సభవారు ఆమోదించినప్పటికీ కూడా ఈ బిల్లును మద్రాసు సిటీ ట్రాన్స్‌పోర్టుకు వర్తించకుండా చేయడం ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.

గ్రామాభ్యుదయప్రాజెక్టుల ఉద్యోగులకు శిక్షణ

పార్లమెంటులో నందా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 30 : గ్రామాభ్యుదయ ప్రాజెక్టులను నిర్వహించే ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల శిక్షణమునకు నిలోఖేరి (కార్నాల్)లో జులై 21 నుండి శాలుగుశాఖాల కోర్సు ప్రారంభించ ప్లానింగ్ శాఖ సంకల్పిస్తున్నదని ప్లానింగ్ శాఖమంత్రి శ్రీగుల్జారీలాల్ నందా గారు నేడు ప్రజాసభలో తెలిపారు. శిక్షణ ఇచ్చే శిబ్బందిని ఎంచుకొన్నారని, కోర్సు నిర్వహించారని మంత్రి చెప్పుతూ ఇలా అన్నారు. "ఆసామ్, బీహారు, బొంబాయి, మద్రాసు, పంజాబు, ఉత్తరప్రదేశ్, మధ్యభారత్, రాజస్థాన్, సౌరాష్ట్రములు రాష్ట్రీయ అభివృద్ధి పథకాలను యేర్పరిచాయి బీహారు, మద్రాసు, మధ్య భారతములు జిల్లా అభివృద్ధి పథకాలను గూడా స్థాపించాయి. కేంద్ర అభివృద్ధి సంఘానికి సలహా యివ్వడానికి ఒక చిన్న సంఘాన్ని యేర్పరిచే అవకాశం వున్నది. ఈ సంఘంలో కొంతమంది పార్లమెంటుసభ్యులుగూడావుంటారు కేంద్రప్రభుత్వ కార్యాలయాలను మార్చడానికి ఏ స్థలాలు తగివుంటవో మంత్రివర్గ ద్రవ్యసంఘం మొకటి యిప్పుడు విచారిస్తున్నదని గృహనిర్మాణము, పప్పయిశాఖల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ నేడు పార్లమెంటులో తెలిపారు. 'ఏ కార్యాలయాలను మార్చాలో గూడా ఈ కమిటీవారు విచారిస్తున్నారు. ఇది యిలావుండగా ఢిల్లీ, కలకత్తా, బొంబాయిలలో అదనంగా కావలసిన కార్యాలయాల నిర్మాణం ప్రారంభమైంది. ఢిల్లీలో 8 లక్షల చదరపు అడుగుల వైశాల్యంకల కార్యాలయ భవననిర్మాణానికి ఈ సంవత్సరం ఉపక్రమిస్తాము' అని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

ప్రభుత్వోద్యోగుల యూనియన్ల పరిగణన

115 భారత ప్రభుత్వ పనివారి ట్రేడ్ యూనియనులను భారత ప్రభుత్వం పరిగణించిందని కార్మికశాఖ మంత్రి శ్రీ వి. వి. గిరిగారు ప్రజాసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. పరిగణన పొందని పనివారి యూనియన్లు అనేకం వున్నాయి. సరియైన మార్గంద్వారా వారి రిజిస్ట్రేషనుకు దరఖాస్తు పెట్టగానే వాటిని పరిగణిస్తాము. ట్రేడ్ యూనియన్ చట్టాన్ని సవరించ దలుస్తున్నాము' అని మంత్రి అన్నారు.

ఒక తరగతికి చెందివున్నప్పుడే ప్రభుత్వోద్యోగుల యూనియన్లు గుర్తిస్తారనే చదరుతున్నదా అని అడగ్గా ఈ విషయమంతా ప్రభుత్వ విచారణలో వున్నదని శ్రీ గిరిగారు సమాధానమిచ్చారు.

ప్ర : ప్రభుత్వోద్యోగులు పార్లమెంటు సభ్యులవద్దకు వెళ్లి వారికి తమ కష్టసుఖములు తెలుపుకోగూడదనే నిబంధన వున్నదా? అని అడగ్గా సంఘాలు పార్లమెంటు సభ్యులవద్దకు వెళ్లి తమ కష్టనిష్ఠురాలను తెలుపుకోవచ్చును గాని వ్యక్తులు తెలుపుకోవలసిన పనిలేదని మంత్రి తెలిపారు.

ఇండియా-ఈజిప్టు వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 29. ఇండియా ఈజిప్టుల వాణిజ్య ఒడంబడిక మరిఒక సంవత్సరంపాటు పొడిగించబడింది.

ఈ ఒడంబడికను అనుసరించి ఈజిప్టు ఇండియాకు ఈ క్రింది చెప్పిన వస్తువులు ఎగుమతి చేసింది :- ముడిపత్తి; నూలు; రాక్ ఫాస్ఫేట్లు; జిప్సమ్; ఫ్లాక్స్.

ఇండియా ఈజిప్టుకు ఈ దిగువ పేర్కొనబడిన వస్తువులు ఎగుమతి చేస్తుంది : పొగాకు; వేరుశనగనూనె; ఆముదం; బట్టలు; తోళ్లు; ఇనుము ఉక్కుసామగ్రి; టైర్లు; ట్యూబులు; ఉన్నిబట్టలు; టీ; ఔషధాలు; జనపనారతో తయారుచేసిన వస్తువులు.

ఈజిప్టులో హిలాలీపాషా మంత్రివర్గ రాజీనామా: సిర్రీపాషా అధ్వర్యాన కొత్తప్రభుత్వం ఏర్పాటు

అలెగ్జాండ్రియా, జూన్ 29. ఈజిప్టురాజు ఫరూక్ హిలాలీపాషా మంత్రివర్గం రాజీనామాను అంగీకరించాడు. హుస్సేన్ సిర్రీపాషా క్రొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు

హిలాలీపాషా తన మంత్రివర్గ రాజీనామాలను నిన్న అపరాహ్ణం ఫరూక్ రాజుకు అందజేశాడు. కొత్తగా మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసిన, సిర్రీపాషా ఇదివరకూ 1940,1949 సంవత్సరాల్లో ఈజిప్టు ప్రధాన మంత్రిగా పని చేశారు. తన మంత్రివర్గాన్ని రేపు ప్రకటిస్తానని సిర్రీపాషా నేడు ప్రతికా విలేకరులతో అన్నారు. తన మంత్రివర్గంలో ఆయా వ్యవహారాల్లో శిక్షణం కల్గించుకోవడం అమెరికా విధానం గాదని, తటస్థంగా ఉండడమే అమెరికా అభిరుచిమనీ ప్రకటన తెల్పుతున్నది.

పోయినా ఈ విదేశీ రాయబార కార్యాలయం అమెరికను రాయబారి కార్యాలయమే అని కైరోలో కమిటీ వర్గాలు అభిప్రాయ పడినవి.

హిలాలీ పాషా ఆరోపణను పురస్కరించుకొని నేడు అమెరికా రాయబారి కార్యాలయం అమెరికా విధానాన్ని స్పష్ట పరుస్తూ ఒక ప్రకటన చేసింది. ఈజిప్టు దేశాంగ వ్యవహారాల్లో శిక్షణం కల్గించుకోవడం అమెరికా విధానం గాదని, తటస్థంగా ఉండడమే అమెరికా అభిరుచిమనీ ప్రకటన తెల్పుతున్నది.

టర్కీ, గ్రీసు, యుగోస్లావియాల మధ్య పరస్పర రక్షణ ఒడంబడిక

లండన్, జూన్ 29: పరస్పర రక్షణ ఒడంబడిక ఒకటి కుదుర్చుకునేనిమిత్తం, టర్కీ, గ్రీసు, యుగోస్లావియాల ప్రతినిధులు రాయబారాలు జరుపుతున్నట్లు సండే అబ్జర్వర్ ప్రకటించింది.

'భూసంస్కరణలు ఎక్కువ పంటకు దోహదమివ్వాలి'

గ్రామాలలో సహకారసంఘాలద్వారా వ్యవసాయంప్రోత్సహించాలనిఅధిష్ఠానవర్గఅభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 29. ఎక్కువ పంటను పండించేందుకు దోహదంచేసే భూమి అమరకపు సంస్కరణలను అమలుజరపడం అవసరమని కాంగ్రెసు కార్యవర్గం దాదాపు పన్నెండుగంటల చర్చల అనంతరం అభిప్రాయపడింది. ఒక్కొక పట్టాదారుకు ఉండదగిన భూమికి ఒక గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించాలనీ, గ్రామాల్లో సహకారసంఘాలను ప్రోత్సహించి వ్యవసాయంపై సహకారసంస్థల యాజమాన్యం ఏర్పాటుచేయాలనీ కూడా కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయపడింది.

వ్యవసాయోత్పత్తి తదితర ఆర్థిక వ్యవహారాల బాధ్యతను గ్రామీణులే పూర్తిగా వహించేటట్లు చేయడం వాంఛనీయము, అవసరమని సభ్యులు భావించారు. ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటైనటువంటి గ్రామసభల పద్ధతిలోనే ఇతర రాష్ట్రాల్లో కూడా గ్రామపంచాయితీలను స్థాపించడానికి ప్రయత్నాలు జరగాలని కార్యవర్గం సూచించింది. కార్యవర్గం ఇవ్వాళ మొత్తం 8 గంటలు సమావేశమైంది. నేటి సమావేశానికి ప్లానింగ్ కమిషన్ సభ్యులుకూడా హాజరైనారు.

భూమి అమరకమును సంస్కరించేందుకు ఏ చర్యలు తీసుకున్నప్పటికీ అవి ఉత్పత్తిని అధికం చేయడానికి తోడ్పడేదిగా వుండాలని సభ్యులందరూ అభిప్రాయపడ్డారు. కౌలుపంటను పండించేందుకు పాడు పద్ధతులనూ, వ్యాపారాయక వ్యవస్థనూ సంస్కరించాలని, అయితే ఈ ప్రయోజనాలను ఏ ఒక్క పద్ధతిని అనుసరించడంవల్లా పొందలేమని నమ్మించుతూ కార్యవర్గం వారు గ్రామంలోని యావత్తు పాడుభూమిని, ఇతర సమాజ సంపదను సహకార సంస్థ పరంగా వుంచి వాటిని నిర్వహించడానికి ప్రయత్నించాలని కోరుతున్నారు.

కమతాల విస్తీర్ణం ఎంత వుండాలి. అనే విషయంపై కార్యవర్గం ఖచ్చితమైన అభిప్రాయాన్ని ప్రకటించలేదు. భూమి సంపాదన ఇప్పటికే చాలావరకు జరిగిపోయిందనీ ఒక గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించినప్పటికీ సంపాదనకి లభ్యమయ్యే భూమి విస్తీర్ణం చెప్పుకోతగినంతగా వుండదని అయితే ఇకముందుమాత్రం ఒక్కొక్క పట్టాదారుకు ఎంతభూమి వుండాలో గరిష్ఠ ప్రమాణం నిర్ణయం కావాలని, ఈ ప్రమాణం ప్రస్తుత కమతాలకు వర్తింపవలసరం లేదని కార్యవర్గం అభిప్రాయపడింది.

ఉత్తరప్రదేశ్‌లో ఏ ఒక పట్టాదారుకు 30 ఎకరాలకుమించి వుండరాదని, అరుంధతీయుల ఎకరాలకంటే తక్కువ కమతాలక్రింద భూమి విభాగం కారాదని శాసనం చేయబడివుంది. ఇతర రాష్ట్రాల్లోనూ దాదాపు ఇలాంటిశాసనాలనే చేయవచ్చును. ఏ రాష్ట్రం వారు ఆరాష్ట్ర పరిస్థితులను గమనించి కనిష్ఠ, గరిష్ఠ ప్రమాణాలను నిర్ణయింపవచ్చును. ఏమైనా వీటిపై ఒకనిర్ణయం చేయడానికిముందు విషయ నిశాకరణ సమగ్రంగా జరగాలని కార్యవర్గం భావించింది. ఈ సమస్యలపై కార్యవర్గం సమగ్రచర్యలను మాత్రమే జరిపింది. కాని, ఏవిధమైన తీర్మానమూ చేయలేదు.

దేశంలో శాంతిభద్రతల రక్షణకు అన్నివిధాలా సహాయం

భారతప్రభుత్వ హోంశాఖమంత్రి కట్జూఅభయం

న్యూఢిల్లీ, జూన్ 29 : అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు శాంతిభద్రతలను రక్షించుకోడం సుకరం చేయడానికి నేను సర్వశక్తుల తోడ్పడతానని అన్ని రాష్ట్రాల ప్రజలకు నేను సేవ చేస్తాను" అని భారత ప్రభుత్వ హోంశాఖ మంత్రి డా॥ కైలాసనాథ్ కట్జూ నేటి రాత్రి యిక్కడ ప్రకటించారు

ఢిల్లి రేడియో నుండి మాట్లాడుతూ మంత్రి ఇలా అన్నారు. "అన్ని రాష్ట్రాల్లోను రాజ్యాంగ విధానమునుసరించి ప్రజాప్రతినిధి ప్రభుత్వాలు యేర్పడ్డవి. శాంతిభద్రతలను కాపాడడము, చట్టములు రుజువు గౌరవాదరాలు తగ్గకుండా చూడడము వాటి ప్రధాన కర్తవ్యమై వున్నది. కేంద్రప్రభుత్వ హోంశాఖ మంత్రిగా అందరికీ సర్వశక్తులా తోడ్పడడం నా విధి. ప్రజల సహకారం లేనిది దేశంలో శాంతి యే విధంగా యేర్పడజాలదో అలాగే వేలాది సాంఘిక సేవకుల సహకారం లేనిది పనుకబడి వున్నవారిని అభివృద్ధి చేయ వీలులేదు పనుకబడి వున్నవారిని పైకి తీసుకొని రావలెనని నా శాఖ వాంఛిస్తున్నది. ఇదివరకు సంస్థానాలుగా వుండిన ప్రాంతాల్లో విశేషభాగం భారత యూనియనులో కలిసి పోయినా కొన్నింటిలో మాత్రము పాత సంప్రదాయాలు, పాత దృక్పథం యింకా వున్నవి. ఈ ప్రాంతాల్లో పరిపాలనా పమైక్యానికి మాత్రమేగాక హృదయాల మనస్సుల పమైక్యానికి గూడ దిద్దుబడి కృతమైన కృషి జరిగాల్సివున్నది. తగు విధులను నిర్వర్తించడంలో సంస్థాన యూనియన్ల ప్రభుత్వాలకు, శాసన సభలకు సంస్థానశాఖ అన్ని విధాల తోడ్పడుతుంది."

దేశంలో ఆదాయం

తలసరి ఆదాయం

న్యూఢిల్లీ, జూన్ 29. 1950-51 సం॥ములో మన దేశంలో తలసరి ఆదాయం 250 రూపాయలు అని కేంద్ర గణాంకాల సంస్థ అంచనా వేసింది. 1948-49 సం॥ములో తలసరి ఆదాయం 246 రూపాయలు అని అంచనా వేయబడింది. 1949-50 సం॥ములో తలసరి ఆదాయం 249 రూపాయలు అని అంచనా వేయబడింది. 1950-51 సం॥ములో తలసరి ఆదాయం 250 రూపాయలు అని అంచనా వేయబడింది. 1948-49 సం॥ములో తలసరి ఆదాయం 246 రూపాయలు అని అంచనా వేయబడింది. 1949-50 సం॥ములో తలసరి ఆదాయం 249 రూపాయలు అని అంచనా వేయబడింది. 1950-51 సం॥ములో తలసరి ఆదాయం 250 రూపాయలు అని అంచనా వేయబడింది.

నేడే చూడండి - సెలెక్టులో
ప్రతిదినము 3 ఆటలు: 2-30, 6 & 9-30
వాహినీ వారి
మల్లీశ్వరి
నిర్మాత-దర్శకుడు-బి.యన్.రెడ్డి

గంటల పంచాంగం

శుభకృత్సంవత్సర ఆషాఢ శు॥ అష్టమి 1953 పంచాంగం జూలై 1 మంగళవారం
సూర్యుడు ఉ 7-5 తూ క్త పం-89 వర్జ్యం సా 5-59 ల 7-39 కు.
శుక్ల నవమి జూలై 2 బుధవారం
సూర్యుడు ఉ 7-25 చిత్ర ఉ 10-26 వర్జ్యం సా 4-18 ల 5-49 కు.

ఆంధ్రపత్రిక

ఒకటిలేదని యొకరింపని పరవర
యుప్రియము తన మనంబున కగు జా
తీయుండు నవనీయుడునికి మనాయుడు
పరమదర్మవరముం కెంపన్-(కుమారకవి)

శుభకృత్సంవత్సర ఆషాఢ శు॥ అష్టమి
మంగళవారం

"భూమిసమస్యలు"

భూమికి సంబంధించి ఏ సంస్కరణలు సంకల్పింపబడినా అవి అధికోత్పత్తికి దోహదం చేసేవిగా వుండాలని కాంగ్రెస్ కార్యవర్గం వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవించనివారు అంటూ వుండరు. జమీందారీలు రద్దుఅయినప్పటికీ దేశంమొత్తం మీద భూమిఅమరకపు పద్ధతిలో ఇంతవరకూ ఎట్టి మార్పులూ జరగలేదు. లోగడ కుమారస్వామి కమిటీవారు అన్ని రాష్ట్రాల్లోనూ సంచారంచేసి ప్రస్తుతం అమలులో వుంటున్న అమరకపు విధానాలను పరిశీలించి కొన్ని సంస్కరణలను సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శ్రీ సుబ్రహ్మణ్యం కమిటీవారు ఈ రాష్ట్ర పరిస్థితులను ముఖ్యంగా విచారించి జరుగవలసిన మార్పులను సూచిస్తూ ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ నివేదికలపై రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం భూమి అమరకం జోలికి వెళ్లక భూమిసమస్యను మార్చడానికి తీర్మానించుకున్నది భూమిశిస్తు పై—ఇందులో నీటితీరు బాగా కూడా చేరివుంది—సర్ ఛార్జీ విధించడానికి రాష్ట్రప్రభుత్వం తయారుచేసిన బిల్లులోని రూపాలను స్థూలంగా మొన్నటిదినం వివరించాం. కేవలం భూమిశిస్తుపైనే ఆధారంచేసుకొని ఈసర్ ఛార్జీ విధించడం కొంతకంటే సయంగావుండేది. అలాగాక ప్రభుత్వం ఇప్పుడు విధించిన సర్ ఛార్జీ స్వయం పోషకం కానటువంటి కమతాలకుకూడా వర్తిస్తుంది. రైతులందరికీ సైతా వారి ఆదాయాన్ని బట్టి కమతప్రమాణంలో వసూలుచేయడం ఈ బిల్లు ఉద్దేశ్యమై నట్లు చెప్పబడింది. ఈసర్ ఛార్జీ విధింపు ఈఉద్దేశ్యానికి పూర్తిగా విరుద్ధం.

ఈ సర్ ఛార్జీ విధింపువల్ల రాష్ట్రప్రభుత్వానికి కానల ఆదాయం 75 లక్షలు మాత్రమే. వ్యవసాయాదాయం కన్నా వ్యాపారాదాయం కన్నా ప్రారంభంలో ఇంతకు మించి రాదని లోగడ అంచనా వేయబడెను. అయితే అదన్ను విధింపు పద్ధతి ఇంతకంటే న్యాయంగా వుండేది. పది ఎకరాలు గల వారుకూడా రూపాయికి నాలుగు అణాలు అదనపు పన్ను చెల్లించవలసివస్తుంది.

ధాన్యం ధర పాలుగు రెట్లు పెరిగినప్పటికీన్నీ రైతులు చెల్లించుతూ వున్న పన్ను అప్పటికి ఇప్పటికి ఒకే స్థాయిలోవుండనన్న విమర్శ లేకపోలేదు. ఆదాయంలో పాటు ఖర్చులుకూడా పెరిగినవనీ, రైతాంగం జీవన ప్రమాణంలో కల్గిన అభివృద్ధి అల్పమనీ అంగీకరించకతప్పదు. భూస్వాములస్థితిని చూచి రైతులందరిస్థితీ దక్కబడిందనిభావించుట సబబుగాదు పదిహేను ఎకరాల మాగాణి, 30 లేక 25 ఎకరాల మెట్ట స్వయం పోషకమైన కమతంగా లోగడ పరిగణింపబడివుంది. ప్రభుత్వం విధించే సర్ ఛార్జీ స్వయం పోషకంగాని కమతాలకువర్తించకుండా చేయడం సబబు. కేవలం భూమి శిస్తునుబట్టిగాక భూమి విస్తీర్ణమును, కల సాయాన్నిబట్టి ఈ సర్ ఛార్జీని విధించడం న్యాయం.

అనలు భూమికి సంబంధించిన అనేక ఇతర సమస్యలు వున్నవి. కౌలుదారీ విధానాన్ని సంస్కరించి చట్టబద్ధం చేసే ఆలోచన ఒకటి వుంది. ఈ శాసనం అన్ని సంస్కరణలకంటే ముందు అమలుకు రావలసిన అవసరం ఒకటివుంది. అది అమలుకువచ్చినప్పుడు శిస్తు చెల్లించే స్వంతదారు పరిస్థితి ఇప్పటికంటే అధ్వాన్నంగా వుంటుంది. స్వంతదారుకు రాగల కౌలు మొత్తం శిస్తు చెల్లించుకే సరిపోకపోవచ్చును. భూమికి సంబంధించి అన్ని వ్యవహారాలు ఇంత అనిర్ణయంగా, అస్థిరంగావుంటున్నప్పుడు, కాంగ్రెసుకార్యవర్గం భూమి అమరకపు విధానాన్నిగురించి ఒకసమగ్ర పథకాన్ని తయారుచేయ సంకల్పించినప్పుడు రాష్ట్రప్రభుత్వం ఈసర్ ఛార్జీ విధింపును మరొక ఓడాకిపాటు జాయిదా వేసినందువల్ల రాగల నష్టం ఏమీ లేదు. భూమికి సంబంధించిన సకల సంస్కరణలుగాని, పన్నులుగాని ఒకదానితో మరొకదానికి సంబంధం లేనట్లు చిల్లరమల్లరగా చేయడంకంటే కొంత కాలం వారణం అయినప్పటికీ సమగ్రంగాచేయడం న్యాయనీయం.

బొగ్గుగని కార్మికుల కనీస వయస్సు

జెనీవా, జూలై 27: బొగ్గుగనుల్లో పనిచేయడానికి నియమితులయ్యే కార్మికుల కనీసపు వయస్సును 16 సంవత్సరాల ప్రమాణంగా అంతర్జాతీయ కార్మికమహాసభ నిర్ణయించింది

ఈవిషయమై ప్రతిపాదింపబడిన తీర్మానానికి అనుకూలంగా 104 ఓట్లు ప్రతికూలంగా 18 ఓట్లు వచ్చాయి 24 మంది తటస్థంగా వూరుకున్నారు.

ఈ 16, 17 సంవత్సరాల్లో రాత్రిపూట గనుల్లో పనులలో నియోగింపబడేందుకు వీలులేదు. రాత్రిపూట పనిచేసే వారు కనీసం 18 సంవత్సరాల్లు అయి వుండాలని ప్రమాణం నిర్ణయించే వీలు బడింది. 16, 17 సంవత్సరాల్లోపల వగతి పూట తరిఫీదుకోసం మాత్రం కనిపెట్టుంచవచ్చు.

అంతర్జాతీయ సమాజ భద్రతా ప్రమాణాలను నిర్ణయించడం విషయమైగూడా ఈసహాసభవారు చర్చించారు గాని, ఈవిషయాన్ని అనంతర సమావేశానికి వదిలివేశారు ఈ పథకం ఇప్పటికే మూడుదశాబ్దాలుగా జరుగుతున్నది. కేవలతీరే మిగులుతుంది.

ఈవిషయాన్ని గాక, మరి కూడాను సంప్రదాయాలను, మూడు సిఫారసులను గూడా ఈసభవారు ఆమోదించారు.

'పత్రికలలో బడ్జెట్ రహస్యాల ప్రకటన సభ్యుల హక్కులను భంగపర్చదు': స్పీకర్ రూలింగ్

మద్రాసు, జూన్ 30: బడ్జెటు ప్రతిపాదనలు కొన్ని సభ్యులకు అందజేసేముందు పత్రికలకు అందచేయుచుండటం శాసనసభ హక్కులకు భంగకరంగాదనీ, అట్టిది జరిగినప్పుడు సెలెక్టుకమిటీకి పంపవలెనని ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదింపవచ్చునని, అయితే ముఖ్యమంత్రితో సంప్రదించి వ్యవహరించుకోవలెననీ మద్రాసు అసెంబ్లీస్పీకరు శివషణ్ముగంపిళ్లైగారు ఇవాళ విశ్వనాథంగారి తీర్మానం సందర్భాన నిర్ణయం ఇచ్చారు.

ఇవాళ 10-30 గంటలకు మద్రాసు అసెంబ్లీవారు స్పీకరు శివషణ్ముగం పిళ్ళైగారి అధ్యక్షతను అసెంబ్లీ కొత్త భవనాల్లో సమావేశమైనప్పుడు తొట్టతొలి విశ్వనాథంగారు బడ్జెటు ప్రతిపాదనలు ఆర్థికమంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి వారంముందే పత్రికల్లో పడినందున, సభ్యులకు తీర్వాత అవి అందజేయ బడినందున, ఈ విషయాన్ని శాసనసభ్యుల సంఘానికి విచారణకు పంపాలని కోరారు.

స్పీకరు ఈ విషయంలో ఎక్కడ సభ్యుల హక్కులకు ఏవిధంగా భంగం కల్గిందో చెప్పాలన్నారు.

ప్రతిపక్ష నాయకులు తొట్టతొలి విశ్వనాథంగారు 19 న తేదీన పత్రికల్లో పడ్డవార్తలను చదువుతూ సభ్యులకు అందచేయడానికి పూర్వం, పత్రికలకు ఇవ్వబడటం సభ్యుల హక్కులకు భంగం చేసినట్లే అని విషయాన్ని శాసనసభ్యుల సంఘానికి విచారణకు పంపాలని కోరారు.

స్పీకరు ఈ విషయంలో ఎక్కడ సభ్యుల హక్కులకు ఏవిధంగా భంగం కల్గిందో చెప్పాలన్నారు.

ప్రతిపక్ష నాయకులు తొట్టతొలి విశ్వనాథంగారు 19 న తేదీన పత్రికల్లో పడ్డవార్తలను చదువుతూ సభ్యులకు అందచేయడానికి పూర్వం, పత్రికలకు ఇవ్వబడటం సభ్యుల హక్కులకు భంగం చేసినట్లే అని విషయాన్ని శాసనసభ్యుల సంఘానికి విచారణకు పంపాలని కోరారు.

స్పీకరు-బిల్లు విషయాలు కమిటీ విషయాలు బయటబడితే సే.

విశ్వనాథంగారు:-బడ్జెటు విషయమైనా అంతే. జాలన్ ఏపరిస్థితులలో రాజీనామా ఇచ్చినదీ మనకు తెలుసు వార్త అక్రమంగా సాధింపబడ్డా, విచక్షణలేకుండా మంత్రిఇచ్చినా, ఇచ్చినవారు అజ్ఞతలో అపసంగా రాజీనామా ఇస్తారు. ఇక్కడ అది జరుగలేదు గనుక ఈ విషయం ఇంతవరకు వచ్చింది ఈ సభ్యుల, సభయొక్క గౌరవానికి భంగకలిగింది.

స్పీకరు-జాబన్ కాలంలో ఇల్లా జర్గింది. అయితే అది అజ్ఞతలో జర్గింది.

విశ్వనాథంగారు-ఇక్కడ అల్లాంటివి బంధనలు వచ్చేవరకు ఈ తీర్మానం ఆమోదించాలి.

స్పీకరు-సభ్యులకు గల హక్కులకు ఏవిధంగా భంగం అన్నదో చెప్పండి.

శ్రీ విశ్వనాథంగారు-ముందు శాసనసభకు బడ్జెటు ప్రతిపాదనలు అందచెయ్యడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. అల్లా జరుగనప్పుడు సభవారి గౌరవానికి భంగం. కమిటీవారు సూచనలను విచారించి, సిఫారసులు వారి ఇష్టం వచ్చినట్లుగా చెయ్యవచ్చు. ఇది మొదటిసారి గనుక మౌఖికంగా ఇచ్చి వదిలేద్దామనవచ్చు.

స్పీకరు-ఇంకొక సభ్యుడు మాట్లాడవచ్చు.

పి. రామమూర్తిగారు:-స్పీకరు మేము చెప్పింది ప్రశాంతంగా విచారించాలి.

స్పీకరు- నేను ఏమిచెయ్యాలో సభ్యుడు చెప్పనవసరం లేదు (హర్షం)

పి. రామమూర్తిగారు-నేనేమి చెప్పేది స్పీకరు విశాలతే నేను కోరుతున్నాను శాసనసభకు అందచెయ్యడానికి పూర్వం పత్రికలకువెళ్లి వారు ప్రచురించడం సభ్యుల హక్కులకు భంగమే.

శ్రీ రాజగోపాలాచారి:-సభ్యులకు, అందచెయ్యడానికి పూర్వం పత్రికలకు వెళ్లింది గనుక ఇది సభ్యుల హక్కులకు భంగకరమని ప్రతిపక్షనాయకుని వాదమై ఉన్నది. ఈ విషయంలో వారు కొంత గందరగోళ పడుతున్నారు ఇది ప్రభుత్వబాధ్యతకు సంబంధించిన వ్యవహారం. ప్రభుత్వ ప్రతిష్ఠకు ఇందు భంగం కల్గింది. సభవారి ప్రతిష్ఠకు భంగం కలుగలేదు బడ్జెటులోపాటు ఈ బిల్లురాక, 'గెజెటులో ప్రకటింపబడి తర్వాత' శాసనసభకు వచ్చిందనుకోండి. అప్పుడు ఏ మవుతుంది? మంత్రివర్గ రహస్యం, అధికారరహస్యంలో బయట బడ్డది. దానివిషయం చర్చ తీసుకోవలసింది ప్రభుత్వంగాని సభవారుగాదు దీన్ని ఉపయోగించుకోవాలని కొందరు చూస్తున్నారు. అది బయట బడినందుకు అందరికన్న మేము విచారిస్తున్నాము.

శ్రీ విశ్వనాథం: ఈ విషయం మా మనస్సులో ఏమీ ద్వైధీభావం లేదు. మంత్రివర్గ ప్రతిష్ఠకోగాక యావత్తు సభవారి ప్రతిష్ఠకు భంగం కలిగింది (విసండి విసండి ప్రతిపక్షసభ్యుల హర్షం) ఈ సందర్భంలో ప్రభుత్వం ధర్మ తీసుకుంటుందో లేదు కుంటుంతో. గెజెటులో పడ్డప్పుడు మాకు అనేక ఉండేదు. గెజెటులో పడటం పత్రికలకు అందచేయడం ఒకేసారి జరుగుతుంది. ఇందులో సభ్యుల హక్కులకు భంగం కల్గింది.

శ్రీ రాజగోపాలాచారి: ఇంకా గౌరవ సభ్యుని మనస్సులో గందరగోళం పోలేదు (నవ్వు) సభవారి హక్కులగానీ, విధులకుగాని భంగంకల్గి నట్లయితే సభవారు ఆలోచించవచ్చు. మంత్రివర్గాన్ని సభవారు పంపివేయ్యవచ్చు. గెజెటులో పడ్డప్పుడు సభవారి ముందు అందచెయ్యకుండా

కృష్ణా ఆనకట్టకు నష్టము

జిల్లా కలక్టరుగారి అభిప్రాయము

బందరు, జూన్ 24: కృష్ణాజిల్లా కలక్టరు శ్రీ కె. శ్రీనివాసన్‌గారు నిన్న సాయంకాలము ప్రెస్సు కాన్ఫరెన్సు జరిపి ఈ దిగువ విషయములపై అధికార ప్రకటనలు చేశారు.

1. ఇరిగేషన్ స్కీములు.-(a) క్రొత్తగూడూరు పల్నీడీ స్కీములు 2725 మిందాపరకు 1030 స్కీములు పూర్తియైనవి. 835 ఎకరాలు అదనముగా సాగగుచూ 177 టన్నుల ధాన్యం పండుచున్నది. (b) పెరువులస్కీము, పూతిపెద్దుల మరమ్మతులు. 152 స్కీములకు 59 తియారైనవి 6208 ఎకరాలభూమిసాగయి 744 టన్నుల అదనపు ధాన్యం పండుచున్నది. (c) పి. డబ్లియు. డి. స్కీములు— 1949-50 సం॥ లో 17 స్కీములకు 18 పూర్తిఅయినవి 9570 ఎకరాలు అదనపు సాగై 8441 టన్నులధాన్యం పండుతున్నది. 1950-51 సం॥ము. 18 యూనిట్లకు 10 యూనిట్లు ఫలించి 6469 ఎకరాలభూమి సాగై 2818 టన్నుల ధాన్యం అదనంగా ఫలించుచున్నది. 1951-52 సం॥ము 7 యూనిట్లు ప్రయత్నించబడినవి. పూర్తికాలేదు. కాని 1587 ఎకరాల భూమి మాత్రమే సాగులోకివచ్చి అదనంగా 204 టన్నుల ధాన్యం ఫలించుచున్నది.

డ్రెయినేజిస్కీములు:- కృష్ణా మఱియు గూడూరు మాత్రమే పూర్తిఅయినవి. దీని వల్ల 5229 ఎకరాలభూమికి లాభించి 728 టన్నుల అదనపుధాన్యం ఫలించుచున్నది.

సర్వేరైతులు:- 5636 టన్నులు అనుకోగా కొనినదానికి 5998 టన్నులు ఖర్చు అయి, 22704 ఎకరాల భూమిలో వాడబడి 1957 టన్నుల ధాన్యం అదనంగా పండింది.

ఎరువులు:- 9913 టన్నులు టార్గెటుకుగాను 27924 టన్నులు ఖర్చు అయినది. గాని ఫలితం దాదాపుగా లేదు. ఉప్పు నేలలో వాడబడినది.

విత్తనాలు:- 857 టన్నుల టార్గెటుకు 1116 టన్నులు 19098 ఎకరాల భూమిలో వాడబడి 1261 టన్నుల అదనపు ధాన్యం పండింది.

గత నెలరోజుల తర్వాత పూర్తి అయిన స్కీములు :-

వీరవల్లి ఛానలు పాడిగింపు పూర్తి అయినది. పెద పట్టణం నారాయణపట్నం స్కీము, పూర్తి అయి నీరు పారుదల గావుచున్నది. ముని యెరుమెన్ ఛానలు పూర్తి చేయబడినది 2000 ఎకరాల భూమి సాగగునని అంచనా వేయబడినది. నందిగామ తాలూకా, కామవరం దెబ్బకొట్టా విగించడం పూర్తి అయినది.

ఇటీవల తలపని పలంపుగా వచ్చిన వరదలవల్ల కృష్ణానది అనకట్టకు కలిగినది అని చెప్పబడే నష్టమును అతిశయముగా చెప్పబడుతూ జానిపల్ల డెల్టాభూములకు తీర్చవలసిన నష్టమును పన్నుపని రైతు సంఘాలవారు తదితరులు చేయు ప్రచారములతో యథార్థము తెలుపబడుటలేదని, కాలవలకిద మరమ్మతులు యాథావత్తు జరుపబడినవనియు, డెల్టాభూములలో ఒక్క ఎకరంకూడా నీరు లేకుండా పోవనియు విలేఖరుల ప్రశ్నకు జవాబిచ్చిరి.

స్త్రీలనుకూడా సైన్యంలో జేర్చ ఫ్రాన్స్ ఆలోచన

పారిస్, జూన్ 28: 21 సంవత్సరాలపైన ఉన్న స్త్రీలను యుద్ధంవస్తే నిర్బంధంగా సైన్యంలో జేర్చటానికి ఫ్రెంచి ప్రభుత్వం ఒక బిల్లును తయారు చేస్తున్నది. వీళ్లు డ్రయివర్లుగానూ, టైపిస్టులుగానూ, పారామెడికల్ విద్యార్థులుగానూ, టైలర్ ఉద్యోగులుగానూ పనిచేస్తారు.

కావలెను

ఫౌంటెన్ పెన్నులకు ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. జీతము రు 90/-, డెయిలీ అలవెన్సు రు. 8/-, ఇంటర్ క్లాసు ఫేర్. స్వంత అడ్రసు ప్రాపిక కవర్లు పంపినవారికి మాత్రమే జవాబు నివ్వబడును. Fairburn & Co., Delhi.

జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

జ్వరము, పిత్తము, జలుబు విశేషముగా. పిల్లలకు మరియు పెద్దలకు సాధారణముగా కలిగిన బాధలకు తగినది అన్నివేళ వాడుచున్నారు

BENGAL CHEMICAL

కలకత్తా, బొంబాయి, కాన్పూరు.

ఏజంట్లు: ఎస్. కోలా గొందర్ & కో., 41, బందరువీధి, మద్రాసు.

'చంద్రనగర్ కౌన్సిల్‌ను రద్దు చేయవద్దు'

రాష్ట్రపతి రాజేంద్రబాబుకు ఉపాధ్యక్షుని వినతి

చంద్రనగర్, జూన్ 29: చంద్రనగర్ - లోకసేవకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. కె. విశ్వాస్ ప్రస్తుతం అమలులోవున్న మునిసిపల్ సభను రద్దుచేయవద్దని కోరుతూ, రాష్ట్రపతి రాజేంద్రబాబుకు తంతి ఇచ్చారు. ఈ తంతిపాఠం ప్రధానమంత్రి నెహ్రూకు కూడా పంపబడింది.-

ఇప్పుడు గనుక ఈ సభను రద్దుచేస్తే నగరంలో అశాంతి ఏర్పడగల సూచకాళం వున్నదని, అందువల్ల త్వరలో జరుగబోవు ఓటింగు పద్ధతిని ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు చేయవలసిందని శ్రీ విశ్వాస్ రాష్ట్రపతిని కోరారు.

చంద్రనగర్ పాలకవర్గం క్రింది ఉద్యోగుల జీతాన్ని పెంచుతూ చేసిన సిఫార్సును ఇండియా ప్రభుత్వ ప్రతినిధి ఆమోదించలేదు. అందువల్ల అచ్చట ఇప్పుడు రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడ్డానికి సిద్ధంగావుంది. నగర పరిపాలకవర్గాధ్యక్షుడు ఈ సిఫార్సును ప్రతినిధి గుర్తించకపోతే, రాజీనామా చేస్తానని చంద్రనగరం అంతరంగిక విషయాలలో ఈయన జోక్యం అవసరమని ప్రధాన మంత్రి నెహ్రూకు తంతిని పంపించారు.

విల్లివాకం తెలుగు హైస్కూలు

సహాయార్థం షహీదా-వహీదా నృత్యం!

రాజమండ్రి, జూన్ 29: విల్లివాకములో నూతనముగా స్థాపించబడిన కనకదుర్గా తెలుగు హైస్కూలు సహాయార్థము, నిన్న రాత్రి స్థానిక మహమూజ్ సినీమాహాలులో డాక్టర్ టి. కనకరాజు, యస్. ఆర్. వి. యస్ గారి అధ్యక్షతన నృత్య - నాటక - మాజిక్ ప్రదర్శనము లీయబడెను. శ్రీ శ్రీ యం. ఏ. రహీంఖాన్ గారి కుమార్తెలు షహీదా-వహీదా కన్యలు అల్వార్యానృత్య భంగిమలు ప్రదర్శించారు. వారి నృత్యమును ప్రేక్షకులు చూచి చాల ఆనందించారు. విఖ్యాత కళకులు శ్రీ పాలగుమ్మి పద్మరాజు గారి 'డాక్టరీ వృత్తి' నాటికలో ఒక అంకము ప్రదర్శింపబడినది. స్థానిక మునిసిపల్ రిసెప్షన్ యిన్‌స్పెక్టరు శ్రీ సత్యనారాయణ, మాజిక్ చేసి ప్రేక్షకులను ఆనందింపజేశారు. వెంగళ్పట్టు జిల్లాలో తెలుగు భాషాభిరుచి కార్యార్థము నెలకొల్పబడిన హైస్కూలు ఆర్థిక సహాయమునకు యీ ప్రదర్శనము జరుగుట-అందులో యిచ్చుటి మాజిక్ మరియు నృత్యాలు కమామీషులు గారి కుమార్తెలు షహీదా-వహీదాల నృత్యము చేయుట హైస్కూలు ప్రజాదరణమునకు కారణమయినది.

కంట్రోల్సు రద్దు

రాజాజీకి కమ్యూనిస్టుల అభినందన

రాజమండ్రి, జూన్ 29: నిన్న సాయంత్రము ధవళేశ్వరము బ్యారేజీ కాంట్రాక్టులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ యేలూరి సూర్యారావు (కమ్యూనిస్టు-మున్సిపల్ కౌన్సిలరు రాజమండ్రి) రాజాజీ మంత్రివర్గము కంట్రోల్సుతో కాటు మిగులుజిల్లాలలో ధాన్యము ఒకజిల్లా నుంచి మరొకజిల్లాకు వెళ్లి పొరయ్యము ఇచ్చివేయుటకు అభినందించారు. పెద్ద భూస్వాములు ధాన్యం అమ్మకుండాగా చేయత్నము చేయవచ్చే భయమున్నదన్నారు. అట్టి సమాచారము తెలిసిన వెంటనే పోలీసుతీరక లేకుండా కఠినచర్య తీసుకుంటే, అభయమూ వుండదన్నారు. మద్యపాననిషేధ కార్యక్రమము సరిగా అమలుజరుగుట లేదనీ, చాలా కఠినముగా అమలు జరపవలసి ఉన్నదనీ హెచ్చరించారు. నూతన బడ్జెటులో వేయబోయే పన్నులు, ముందుగా పైపిపాక్కటము చాలా లోపభూయిష్టమైన విషయమనీ-ఇది ఎవరివల్ల వెల్లడైనదో విచారించి-అందుకు కారకుడైన మంత్రిచేత రాజీనామా చేయించాలని కోరారు.

గోదావరి కేంద్రకోఆపరేటివ్ స్టోర్సు

పాలకవర్గ సమావేశం

రాజమండ్రి, జూన్ 29. ఈ రోజు మధ్యాహ్నం 1 గంటకు జరిగిన, గోదావరి సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు పాలకవర్గ సమావేశములో, శ్రీ బిక్కిన రామయ్య, బి. ఏ. బి. యల్., అధ్యక్షులుగానూ, శ్రీ నిడదవోలు వెంకటనరసింహం గారు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ నీరుకొండ వెంకటరామారావు యల్. యల్. బి., యం యల్. ఏ గారు కోశాధిపతిగానూ, ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

ప్రొఫెసర్ లాటిమూర్

వాషింగ్టన్, జూన్ 28: అమెరికా రాజకీయశాస్త్ర ప్రొ॥ ఓవెన్‌లాటిమూర్ అమెరికాను విడిచి వెళ్లరాదన్న విషేధాజ్ఞను నేడు అమెరికా ప్రభుత్వం రద్దుచేసి ఆయనకు క్షమాపణ చెప్పనున్నది.

న్యూఢిల్లీ లేఖ: ఆంధ్రపత్రిక విలేఖరి

స్త్రీలస్థితిని చక్కబరచడానికి పార్లమెంటు సభ్యులకృషి: రేడియో కేంద్రాల అభివృద్ధికై ఆంధ్రప్రతినిధుల ప్రసంగాలు

తూ. గో. జిల్లా గ్రామాభివృద్ధి సంఘము

గతిమాసం జరిగినకార్యక్రమ సమీక్ష

రాజమండ్రి, జూన్ 28: జిల్లాకలెక్టరు శ్రీ యస్. యస్. మణి, ఐ. సి. యస్. గారి అధ్యక్షతన ఈ రోజు సాయంత్రం 4 గంటలకు, స్థానిక పబ్లిక్ కలెక్టరు ఆఫీసులో, పై సంఘపు యొక్క సెలవరి సమావేశము జరిగినది. రూరల్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ జి. వి. రాయపరాబుగారు, కమిటీవారి గత సమావేశము లగాయతూ యిప్పటి వరకు వారి శాఖద్వారా వివిధ గ్రామాలఅభివృద్ధి కార్యక్రమములో జరిగిన పనులు వివరించి తమ రిపోర్టును చదివారు. పుణ్యక్షేత్రం-రఘుదేవపురం-ఇనుగంటివారిపేట-మునికూడెలి, వగైరా గ్రామాలలో మంచినీటి కాలువలు త్రవ్వుటను గురించి వ్యవహారము ఎంతవరకు వాగినదీ, వివరించారు. గ్రామాలయాభివృద్ధి కార్యక్రమములో కవలగొయ్యి-రుయిదేవపురం రోడ్డు ఎట్టి కిట్టు హైవేస్ డివిజనల్ యింజనీరు గారి అంగీకారముకు పంపబడినట్లు చెప్పారు. వ్యవసాయకపు ఎఱువుల ఉత్పత్తి పనులు కూడా యీ డిపార్టుమెంటు ద్వారా జరిగిందని, 676 మాత్రపు ఎఱువు పాతరలు త్రవ్వబడినా యని -106 పాతరలకు సేయబడినవి - మొత్తము 503 టన్నుల ఎఱువు తయారు చేయబడిందనీ, వివరించారు. 74 కేసులలో ప్రథమచికిత్స చేయబడినదనీ 19 కోట్ల ఆరోగ్యవిధులు నిర్వర్తించి చూపబడినవనీ ఖద్దరు ఉత్పత్తి కార్యక్రమముకూడా బాగా సాగుతూందనీ ఏప్రిల్ నెలలో 480 గజముల ఖద్దరు తయారించబడినదనీ, తెలిపారు. గ్రంథాలయ కేంద్రములలో 560 గ్రామీణులు చదువుకొనుటకు వచ్చారిన్నారు.

యీ శాఖద్వారా జరిగిన పనులు చుఱుకుగా, అలస్యములేకుండా జిల్లా బోర్డు హైస్కూల్ రిసెప్షన్ డిపార్టుమెంటులతో ఎట్టి పక్షపాతముతో జరపాలో చర్చించుకుని, మరుసటినెల సమావేశము 26-7-52 వ తేదీని రాజమండ్రి తాలూకా మిత్రపాడులో జరుగుటకు నిర్ణయించారు. సమయాభావ రాత్రి పాత్రకాలలు జిల్లాకోర్టు సమాకారముతో పడుగుటకు విన్నవించారు.

జిల్లా వెల్ఫేరు ఆఫీసరు శ్రీ పి. తిరుపతి, జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు, కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు, గ్రామాభివృద్ధిశాఖ డిప్యూటీ డైరక్టర్ శ్రీ తంగిరాల రామారావు, జిల్లాకోర్టు ప్రెసిడెంటు శ్రీ మూరిన వరసన్న, మాజీ శాసనసభ్యులు శ్రీ కొవ్వూరి వీరరాజా పండు లక్ష్మణస్వామి తున్నగారు హాజరైనారు.

తాలూకా, పట్టణ గ్రామ కాంగ్రెసు సంఘాలు

అనంతపురంజిల్లా పంచూధ్యక్షుని విజ్ఞప్తి

అనంతపురం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంగా జారాయణప్ప గారు యీ క్రింది విధముగా తెలియజేయుచున్నారు: కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించుగడువు జూన్ 30 వ తేదీతో అంతమగుచున్నది అని॥ భా॥ కాంగ్రెసు కమిటీవారు యీ గడువు పొడిగించు విషయమును, ఆలోచించుచున్నారు. గడువుకన్నా ముందుగా కానియెడల రాజీనామా, నిరుత్సాహపడక తీవ్రకృషిచేసి ఎక్కువ మందిని కాంగ్రెసు ప్రాథమిక సభ్యులగను, కాంగ్రెసు కార్యకర్తలుగను యీ నెల 30 వ తేదికి చేర్పించి, ఆయాతాలుకాలకు మూడుకాపీలు చొప్పున తమవద్ద కాపి వుంచుకొని రెండుకాపీలు చేర్పించిన పుస్తకములతో పాటు జిల్లా కాంగ్రెసు కార్యాలయమునకు పంపవలయును అందుకయ్యే పూర్తి మొత్తములు తిప్పిఇవ్వ పుస్తకములతో పాటు పంపవలయును. తిరిగి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు నిర్ణయించిన స్కీములప్రకారం డబ్బును, ఆయా తాలూకా, గ్రామ, పట్టణ సంఘాలకు పంపబడును.

వివిధ వర్గములవారు కాంగ్రెసులో మెంబర్లుగా చేరి, యితరులను మెంబర్లు, ఎక్కువమందిని చేర్పించుకొని, గాంధీమహాత్ముడు తెచ్చిపెట్టిన స్వరాజ్యమును సుస్థిరముగా నిలబెట్టుకొనుటకు, అనుకూల వాతావరణమును కల్పించవలయును. దుష్టశక్తులను దూరంచేసి దేశాన్ని కాపాడవలయును. యీభాధ్యత ప్రజలదేనని, భావించి పవిత్ర భావము కలిగి కాంగ్రెసులో చేరి కార్యకర్తలై ప్రచారంగము పనిచేయుట్కు బక్షపాతి చేసి, మద్రాసు రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వముచేసి ఘనకార్యములు సామాన్య ప్రజలకు అందేటట్టు చేయవలయునని మనవి చేయుచున్నాను

దేశంలో స్త్రీలస్థితిని చక్కబరచటానికి కొన్ని చట్టాలు కావాల్సని పార్లమెంటు సభ్యులు కొందరు ఉత్సాహపడ్తున్నారు. హిందూ కోడ్ బిల్లువలె కొందరు వద్దని, కొందరు ఇండియన్ కోడ్ బిల్ గా మార్చమని-అనేక విధాలుగా వ్యక్తి రకం పటం వల్ల దానిని ముక్కలు ముక్కలుగా పార్లమెంటులో ప్రవేశపెట్టటం మంచిదని కాంగ్రెసుపార్టీ "న్యాయ సలహాసంఘం" లో తీర్మానించబడింది. తదనుగుణంగా ముందు వివాహాలకు సంబంధించిన భాగాన్ని అన్నిమతాలకు వర్తించేలాగున బిల్లురూపంలో పార్లమెంటు ముందుంచటానికి నిర్ణయింపబడింది. పెళ్లిని రిజిస్టర్ చేయించుకోటం విడాకులు పుచ్చుకోటంలో స్వాతంత్ర్యం, అందులో పురుషులకే విడాకులు కావాలన్న పక్షపాతరహిత విడాకులు అవసరం కలగజేసివుండు, స్త్రీకి భరణం సంక్రమించే ఏర్పాట్లు—ముఖ్యమైనవి. అయితే రిజిస్టర్ చేయటమనేది వ్యక్తుల ఇష్టాయిష్టాల్ని బట్టి నిర్ణయించుకోవచ్చట. కాబట్టి శ్రీనివ్ పిట్టమనేటి సంస్కరణ అంటం ఉచితం. ఈ సంస్కరణకు రూపాన్నిచ్చి త్వరలో పార్లమెంటులో ప్రవేశపెడ్తారు. ఈ లోగా శ్రీ యస్. వి. రామస్వామి (సేలం) జబ్బులు - కలవారిని "వంధ్యాత్వం" విధిగా కలగజేయాలని ఒక బిల్లును శ్రీ పెహ్రూ ఆమోదానికి పంపారు. ఈ బిల్లు అమలులోకి వస్తే, దేశంలో రోగిష్టి సంతానం ఉండదని, వీరి అభిప్రాయం అయితే శ్రీ పెహ్రూ దానికైన తన అభిప్రాయాల్ని ప్రకటించనుండగానే తిప్పి పంపించారు. శ్రీ రామస్వామి మాత్రం తన బిల్లుకు పార్లమెంటు ప్రవేశం కలగనుందని ఆశిస్తున్నారు. కవున్సిల్ ఆఫ్ స్టేట్స్ సభ్యురాలు శ్రీమతి హాబిబుల్లా (ఉత్తర ప్రదేశ్) వ్యభిచార నిరోధాలవాకికి, వ్యభిచారిణుల పరిస్కరణకు ఒక బిల్లు తయారుచేసి దానిని పంచవర్ష ప్రణాళికలో చేర్చాల్సిన క్రమాన్నంతా తెల్పుతూ ఒక దీర్ఘ వాఙ్మయాన్ని శ్రీ పెహ్రూకు పంపింది. శ్రీ రామస్వామి లాగానే ఆ మె కూడా ఆశిగా ఉంది. శ్రీ పెహ్రూకు "అభిప్రాయఆమోదార్థం" రోజూ ఇలా మగతా రంగాల్లోకూడా రెండు మూడు బిల్లులు, సూచనలు వస్తూనే ఉన్నాయి.

ఇద్దరు తెలుగు సభ్యులు

పార్లమెంటులో ఉన్న సభ్యులంతా మాట్లాడుతామంటే పార్లమెంటు ఏ మత్తుతుందో చెప్పలేం. మామూలుగా ఈ రోజుకు ఏడెనిమిది మంది మాట్లాడటానికి పిలవుతుంది. ఈ మధ్యలో ఆ పేరులనువచ్చే ధర్మగంటేమోగ్లో సభాధ్యక్షుని తీర్పుల్లో చాలా కాలయాపన అవుతుంది. మొదటి రోజుల్లో శ్రీ శేలవ్వన్ (మలబారు)కు, ఈ సభలో జరిగేది వాస్తవికతకు పన్నిహితమైన కలాపమేనా అని సందేహం వచ్చింది. ఒక సభ్యుడు ఒక చిన్న ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడటం, బహుశా ఆ సభ్యుడు ఆ ప్రాంతీయ అవసరాల్ని ప్రభుత్వపు దృష్టికి తీసుకొని రావటానికోసం అని అనుకోవచ్చుకదా. తెలుగుగడ్డనుంచి అనేకులు మేధావులు, వాయకులు, యువకులు వగైరా ఎన్నిక అయినారు. తెలుగువాట తీరని అవసరాలు అనేకం ఉన్నాయి. ఒక్కొక్కరికాళ పైన కర్చు జరిగినట్టయ్యేదు పామాన్యంగా ఎవరో ఒక తెలుగు సభ్యునికి మాట్లాడే అవకాశం వస్తూనే ఉంది. ఇంతవరకు సవ్యంగానే ఆ అవకాశాల్ని వినియోగించుకుంటున్నారు. కాని "ప్రచారం-ఆకాశవాణి" కాళపైన చర్చలో ఇద్దరు అచ్చాడీల్లాంటి తెలుగువారికి మాట్లాడే అవకాశం లభించింది. అందులో ఒకరు కమ్యూనిస్టు మద్దతుతో విజయవాడ నుంచి వచ్చిన శ్రీ మారీంద్రబాధ ఘటోపాధ్యాయ - రెండు ఇబ్రహీంపట్నంనుంచి వచ్చిన కాంగ్రెసు సభ్యుడు జవాబ్ సాదత్ అలీఖాన్. జవాబ్ సాదత్ అలీ హైదరాబాదులోనే నివాసం కాబట్టి ఇద్దరు సభ్యులూ, రేడియో స్టేషన్లు ఉన్నచోటునుంచే వచ్చారు రెండు రేడియో స్టేషన్లకు అభివృద్ధి అవసరం - రెండూ చిన్నవే - రెంటి క్రింద రేడియోలు తక్కువ - తెలుగువాట విద్వాంసులకు ఈ స్టేషన్లు ఇవ్వగలిగినంత ప్రోత్సాహం ఇవ్వలేకుండా ఉన్నవి - స్టేషన్ల ప్రసార శక్తిని పెంచుతే నేగాని అవి తెలుగు వాటికంతికూ ఉపకరించవు. ఇంత గ్రంథం ఉంటే, మన తెలుగు సభ్యులిద్దరు ఏమి మాట్లాడారు? ఏమీ లేదు!!

సైనాకు వెళ్ళిన సంస్కృతిక రాయబారం

ఈ మధ్యనే సైనాకు వెళ్ళిన మన సంస్కృతిక రాయబారవర్గం తిరిగి వచ్చారు వీరా మహా బాగుంటుంది అని మనవారిలో కొందరికి నిజమైన సమ్మకం. ఒక సుభాషితం ఈ సందర్భంలో ఉదాహరణయుక్తం అస్తికులతో దేవుని ఉనికిపైన వాదించ నక్కరలేదు నాస్తికులతో వాదించి ప్రయోజనం లేదు. కమ్యూనిస్టు దేశాలను గురించి చెప్పాల్సి వస్తే ఈ సుభాషితం దృష్టిలో ఉంచాలి. దీనికిముందు కొంతపాత చరిత్రలోకి తొంగిచూడటం అవసరం. సైనాకు పూర్వం మనవారు వెళ్ళేవారు. సైనావారూ ఇక్కడికి వచ్చేవారు. పూర్వ యాత్రికులు - వివిధ దేశాలవారు - వివిధ దేశాల్ని గురించి వ్రాసి ఉంచారు. మార్కోపోలో, ఫాహియాన్, హ్యూన్‌త్సాంగ్ మొదలైనవారు వ్రాసిన విషయాలు, మరి విరోధాభాసాటంగా మారింది చూసినట్లు వ్రాశారో లేక లంచాలు తిని చెప్పింది చెప్పినట్లు వ్రాశారో మనకు తెలియదు నేటికి మనకు కొన్ని దురవస్థలు సంప్రాప్తించాయి. మొన్న ఈ మధ్య తిరిగి వచ్చిన రాయబారవర్గ సభ్యులంతా — సైనా ముందుకు పరుగుస్తోంది అని ఒప్పుకున్నారు. రెండేళ్లలో సైనాదేశం అభివృద్ధి మార్గాన చేసినయాత్ర చాలా అభినందనీయమని ఒప్పుకున్నారు. కాని ఇద్దరు ముగ్గురు సభ్యులు—క్రియాకలాప అమరనాథ్ ఝా, ఆచార్య వరేంద్రదేవ, ఫ్రాంక్ మొరెస్ మరికొన్ని విషయాలను కూడా తాము గమనించినట్లు ప్రకటనలు చేశారు. బ్యాసాలు వ్రాశారు. శ్రీ ఝా, అక్కడ విశ్వవిద్యాలయాల్లో సైనా భాష గ్రంథాలని తప్ప మిగిలిన వాటిని తొలగించేశారని, విద్య బెబ్బతింటోందని అన్నారు. శ్రీ వరేంద్రదేవ అక్కడ వ్యక్తి స్వాతంత్ర్యం లేదన్నారు మిస్టర్ మొరెస్ అక్కడ భావస్వాతంత్ర్యం లేదని, దేశం అభివృద్ధిచెందటం పేర ప్రజలకు అదనపు కష్టాలొచ్చాయని వ్యాసాలు వ్రాశారు. అమెరికా పత్రికలకు కూడా వ్రాస్తున్నారు. కాని తమకు తోచినట్లు భావించిన వారి విజయతీరూరులని అవటం ఎంతవరకు భావ్యం? కమ్యూనిజాన్ని ఇష్టపడినంత మాత్రాన అమెరికా ఏకాంటాలు అయిపోతాయా? శ్రీ చలపతిరావు, సైనాలో నూతన ప్రభుత్వం చేసిన కృషిని, అక్కడి జాయకుల కృషిని మెచ్చుకుంటూ వ్యాసాలు వ్రాస్తున్నారు వీరు సైనావారి డబ్బు తిన్నారని అమెరికా అభిమానులు అనటం ఇంతవరకు జరగలేదు. వియంతి తత్వదేశాలలో జరిగే అభివృద్ధిని, ప్రజాస్వామ్య దేశాలు కూడా ఎలా జరపటమూ అని ఆలోచించటమే మన ప్రభుత్వలక్ష్యమని — ఇక్కడ జరిగే అభివృద్ధిని-అక్కడ జరుగుతున్న అభివృద్ధిని బాధిస్తున్నది. తీరా ప్రజలే మని కొందరు భావిస్తున్నారు. ప్రజల సాముదాయికశక్తిని సంపూర్ణంగా త్వరితంగా వినియోగపరచే పద్ధతిని ప్రజాస్వామ్య వ్యవస్థలో చూపలేకపోవటం, ఇలా స్వదేశంకంటే పరదేశాల్ని ప్రేమించేవారి సంఖ్య పెరుగుదలకు కారణం.

దేశంలో అణుశక్తి పదార్థాల గనులు

న్యూఢిల్లీ, జూన్ 28 "అణుశక్తి ఉత్పత్తికి పనికివచ్చే పదార్థాలలో ఇండియా పడమటి, తూర్పు తీరాల్లో లభించే మోనజైట్ ఇసుకకాక, బీహార్ లోను తదితర ప్రాంతాలలోనూ యురేనియంగనులు కూడా కనిపించినవి. అయితే దక్షిణమధ్యప్రాంతాన అని ఎక్కడవున్నవో మాత్రం చెల్లడం పటాన్నికి వీలులేదు" అని ప్రకృతి సంపదల శాఖ మంత్రి మౌలానా ఆజాద్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

"దేశంలో అణుశక్తి ఉత్పత్తి యంత్రాన్ని కొలంబో పథకం కింద భారత అణుశక్తి సంఘం నూతనంగా చిన్నదిగా చేసింది. పరిశ్రమలకు అణుశక్తి వినియోగంవున్నది 10 సం॥లో పాధ్యపడవచ్చును" అని ఆయన వివరించారు.

కలకత్తా మేయిలు ఆలస్యం

చత్రపురంవద్ద రైళ్ల రాక పోకలకు ఆటంకం

విశాఖపట్నం, జూన్ 30: కలకత్తా వెళ్తున్న ఒక గూడ్సు రైలుకు చెందిన 8 వాగన్లు బరంపురం అవతల ఛత్రపురంవద్ద పట్టాలు తప్పినవనీ అందువల్ల రైళ్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడినట్లు ఇక్కడికి వర్తమానం వచ్చింది ఇందువల్ల కలకత్తానుంచి వచ్చే మద్రాసు మెయిలు వాల్గున్నర గంటలో ఆలస్యంగా వస్తుందని మధ్య రైల్వే కేంద్రస్థానం సంబంధిత వర్తమానం వచ్చింది.

అమెరికా విమానస్థావరాల నిర్మాణం

వాషింగ్టన్, జూన్ 28: అమెరికాలోనూ, ప్రపంచంలో ఇతర ప్రాంతాలలోనూ అమెరికన్ విమాన స్థావరాల నిర్మాణానికి అమెరికా ప్రజా ప్రతినిధిసభ నేడు 120 కోట్ల డాలర్ల ప్రత్యేక గ్రాంటును మంజూరు చేసింది.

క్రీడారంగం

ఎమ్. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 30: మద్రాసు యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత పాయంకాలం 3 వ సూర్యా ఫ్రైడీ బ్యాట్టుకు, బింగో స్పోర్ట్స్ క్లబ్‌కు రెండవ పర్యాయం జరిగిన ఆటకూడా డ్రా అయినది. ఏ పక్షంవారు గోలచేయలేదు. నిన్నటి ఆటలో సూర్యా ఫార్వర్డ్సు ధన్‌బాదూర్, దిలీప్‌సింగు, తురాణీ బదూర్‌లు, బింగో ఆటగాడు తంగరాజ్ విశేష నైపుణ్యాన్ని ప్రదర్శించి బాగా అడ్డారు.

మొదటిఆటలో హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ స్పోర్ట్సుక్లబ్ జట్టు మద్రాసు జయభారతి యునైటెడ్ క్లబ్‌ను (2-1) ఓడించారు.

ఎమ్. సి. సి. హాకీ టూర్నమెంటు

మద్రాసు, జూన్ 30: ఎమ్. సి. సి హాకీ టూర్నమెంటులో గత పాయంకాలం హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ జట్టు (2-1) మద్రాసు రెజిమెంటును ఓడించాడు.

మరొక ఆటలో కాపర్సుజట్టు ఒక్క గోలుతో అమ్మోనాక్లబ్‌ను ఓడించాడు.

హెల్సింకీ ఒలింపిక్ పోటీలు

కలకత్తా, జూన్ 29: హెల్సింకీ ఒలింపిక్ పోటీలలో పాల్గొనే ఇండియా ప్రతినిధులలో రెండవజట్టు 30 మంది అటగాళ్ళు. అధికారులు జూలై 9-వ తేదీనుంచి ఇక్కడినుంచి బయలుదేరతారని తెలుస్తున్నది.

వాటర్ పోలో జట్టుమరుసటి తేలం పురిరమంచుకున్నారు. వారికి బదులుగా తూతిపోటీలలో పాల్గొనడానికి ముగ్గుర్ని పంపుతారు. డైవింగ్‌లో ఆసియా ఛాంపియన్ అయిన కె. పి. గుప్తార్, మిస్ డాలిసర్, పి. మల్లిక్ లను, ప్రస్తుతం లిటన్‌లోఉన్న విజయవర్మకు పంపుతారు.

సాధిక్ వార్ గాని, అహుదత్తుగాని వారితోకూడా వెళ్ళవచ్చు.

100 మీటర్లలో కొత్తరికార్డు

కాటర్ డామ్, జూన్ 29: క్రిందటి ఒలింపిక్ పోటీలలో పాలుగు బంగారు పతకాలు (ప్రథమ స్థానాలు) సంపాదించిన మిసెస్ ఎఫ్. బ్లాంకర్స్‌కోన్ నేడిక్కడి పుమెన్స్ 100 మీటర్లలో కొత్త వరల్డురికార్డు స్థాపించింది. ఆ దూరాన్ని ఆమె 11.4 సెకండ్సులో పరుగెత్తినది.

రేడియో

జూలై 2 బుధవారం

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8-0 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు.

మ॥ 1-0 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వార్తలు 1-50 నుంచి 2-0 వరకు తెలుగున వార్తలు 4-0 నుంచి 4-30 వరకు రికార్డులు.

సా॥ 5-30 పప్పు పోతేశ్వరరావు వీణ-5-50 పురాణం పురుషోత్తమశాస్త్రి 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థులకార్యక్రమము యెట్లు చెట్లు—గేయము. రచన అడివి బాపిరాజు విశేషాలేమిటి? కబుర్లు. ప్రభుత్వ పశువర్ధక శాఖవారి ప్రసంగము ప్రకటనలు. ధరలు. వాతావరణము. 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము. లాక్షాగృహదహనము భారత కథాకాలక్షేపము సంగీత శిక్షణ 7-45 కాలదర్శనము వార్తావిమర్శ, ముద్దులు శ్రీరామమూర్తి 8-0 పప్పు పోతేశ్వరరావు వీణ 8-30 పురాణం పురుషోత్తమశాస్త్రి 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 శ్రోతలుకోరిన పాటలు (రి) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7-30 కల్పకం స్వామినాథన్-వీణ 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 ఇ. పి. రత్నగిరీశ్వరన్-వయోలిన్ 1 మహిళా మండలి 1-30 (రి) 1-40 హిందీలో వా॥ 1-50 (రి) 2-10 నుంచి 2-45 వరకు హిందీ పాఠము (తమిళమున) 4 మద్రాసు (బి) వరకు 4-30 నుంచి 5 వరకు పాశ్చాత్య సంగీతము (రి).

ఖట్మండూ కలకత్తా విమాన సర్వీసు తిరిగి ప్రారంభం

విమాన కంపెనీ క్షమాపణ

ఖట్మండు, జూలై 29: జూన్ 21 తేదీన ఆపివేయబడిన కలకత్తా-ఖట్మండూ విమాన సర్వీసును ఇండియన్ నేషనల్ ఎయిర్ వేస్ తిరిగి ప్రారంభించడానికి నేపాల్ ప్రభుత్వం నిన్న అనుమతించారు. ఈ వైమానిక కంపెనీ యజమానులు తమ విమాన తోడకుల దుష్ప్రవర్తనకు క్షమాపణ చెప్పారు. నేడు యథాపూర్వంగా విమానాలు బయలుదేరుతవని తెలుస్తున్నది.

విమాన పరిస్థితిలో వున్నదో లేదో పరీక్షించి తరువాత ప్రయాణీకులను ఎక్కించుకోవలసిందని నేపాలు ప్రభుత్వం చేసిన ఉత్తరువును ఆచరణలో పెట్ట విమాన చోదకులు నిరాకరించడంవల్ల ఈ సర్వీసు ఆగిపోయింది. కొంతమంది వైమానికులు నేపాలు మంత్రులను అవమానించారనికూడా తెలుస్తున్నది.

వైమానిక కంపెనీవారు క్షమాపణ చెప్పుతూ ఇట్టి సంఘటనలు తిరిగి జరగవని, వైమానికులు ప్రభుత్వాజ్ఞలను శిరసావహింపకపోతే వారికి తగిన శిక్ష విధించబడుతుందని హామీ యిచ్చారు.

రాష్ట్రీయ గ్రామ వైద్య సంఘం

తిరుత్తనిలో సమావేశం

తిరుత్తని, జూలై 25: రెండవ రాష్ట్రీయ గ్రామవైద్యసంఘం ప్రథమ సమావేశము నిన్నటిదినము ఈయూరి యందలి శ్రీ వెంకటేశ్వర మెడికల్ హాలులో డా॥ పి. రామచంద్రరాజుగారి యాజమాన్యమున జరిగింది. ఈ సమావేశానికి అన్ని ప్రాంతముల నుండి గ్రామవైద్య ప్రతినిధులు మాత్రమేకాక ఆయుర్వేదాభిమానులు పాలకులు వచ్చియుండిరి. ప్రప్రథమముగ దైవప్రార్థనముతో కార్యక్రమము ప్రారంభింపబడినది. డాక్టరు వి. రామారావుగారు పభికులకు స్వాగతమొసగుతూ, తమాదు మదరాసు ప్రభుత్వమువారు ఇండియన్ మెడికల్ స్కూలులో ఎల్. ఐ. ఎం. కోర్సును రద్దుచేస్తూ గ్రామవైద్య సహాయముకొరకు మరియొక దానిని చిన్నదిగా వైద్యకోర్సు పెట్టదలచుచున్న పద్ధతులను విమర్శించుచు ఆయుర్వేద వైద్యరక్షణార్థమై స్థాపింపబడిన ఇండియన్ మెడికల్ స్కూలులోని తరగతులను తీసివేయుట, పద్ధతులమార్పుట కూడనిపనియనియు, ఇట్టి అన్యాయపు మార్పులు జరుగకుండా మనమందరము సమైక్యంగా దోషమును పాలింపవలెననియు చెప్పారు. సభాధ్యక్షులగు డాక్టరు రామచంద్రరాజుగారు కూడా గాంధీ రోషశ్యామలమొసగుచు దివంగతులు శ్రీ రాజా పానగంటి రామారావుజీంగారి వంటి ఆయుర్వేదాభిమానులగు గ్రామవైద్యులకే పంపాదింపబడిన ఇండియన్ మెడికల్ స్కూలు ఉద్దేశ్యములను-కార్యక్రమములను తమాటి మదరాసు ప్రభుత్వము వారు మార్చివేసి తిమ్మని బిమ్మనిగా బిమ్మని తిమ్మనిగా చేయరాదనియు ఎల్. ఐ. ఎం. కోర్సులు రద్దుకారాదనియు సహేతుకమైన కారణాలతో నిరూపించి చెప్పారు. తదుపరి శ్రీయుతులు పి. టి. రామచంద్రరాయుడు, జి సుందరరావు మున్నగు ప్రముఖులు పేరుకులు కూడా ఉపన్యసించారు.

తీర్మానములు

మదరాసు ప్రభుత్వమువారు ఎల్. ఐ. ఎం. కోర్సును రద్దుచేస్తూ జి. పి. ఐ. ఎం. కోర్సును మాత్రమే ప్రవేశపెట్టి గ్రామ వైద్య సహాయముకొరకు పేరు చిన్న కోర్సు కొరకానిని పెట్ట తలపెట్టుచుండుట సవ్యమైన పనిగాదనియు, చోప్రా కమిటీ శిఫార్సుల ననుసరించి గ్రామ వైద్యమునకు మరొక చిన్న కోర్సును నామమాత్రముగా పెట్టదలంచుట న్యాయము గాదనియు, గ్రామాదులలో జన సముదాయమునకు అభిమాన పాత్రమైన ఆయుర్వేది వైద్య విధానమునట్లు ప్రభుత్వము చవతిల్లి ప్రేమను చూపరాదనియు, గ్రామ వైద్య సహాయమునకు మరియొక చిన్న కోర్సును ఏర్పాటు చేయుటకంటె, ఇదివరకే గ్రామ వైద్యము కొరకు ఏర్పాటు చేయబడియుండు గ్రామ వైద్య శిక్షణమునే అభివృద్ధి చేయుచు అట్టి కోర్సులో ఉత్తీర్ణులయిన వైద్యులకు మాత్రమే ప్రోత్సాహ మివ్వవలసి వదిగను, ప్రస్తుతము గ్రామాదులలోని అనేక రూరల్ వైద్యాలయములలో వైద్యులు లేనందున మూసివేయబడియున్నవి. ఆ స్థానములకు రిజిస్టర్డ్ అర్హతలతో ఉత్తీర్ణులైనవారిని ప్రభుత్వమువారు వెంటనే నియమించునటుల ఏర్పాటు గావింపవలసినదిగను, గ్రామ వైద్యుల కొరతలను నివేదించుటకు ఆరోగ్యశాఖ మాత్యునివద్దకు సంఘ పక్షమున రాయబారమును పంపింపవలసినదిగను, గ్రామ వైద్యుల సంఘాభివృద్ధికి దోహదముగా నుండునట్లు ఈ సంఘ పక్షమున "వైద్య జ్యోతి" అను పచిత్ర మాస పత్రికను ప్రచురింపవలసినదిగను ఇంకను అనేకములను తీర్మానములు చర్చించి అంగీకరించారు. తదుపరి శ్రీ పి. టి. రామచంద్రరాయుడు గారి వందన సమర్పణములతో సభ పాంతముగ ముగింపు గావింపబడింది. (స్వ. వి.)

తిరుత్తని తాలూకా కాంగ్రెసు సంఘం

తిరుత్తని, జూలై 24: తిరుత్తని తాలూకా కాంగ్రెసు ఆడ్ హాక్ కమిటి ప్రథమ సమావేశము శ్రీ మునిస్వామి నాయుడు మెమోరియల్ హాలులో నిన్నటిదినం శ్రీ పి గోపాలరెడ్డిగారి యాజమాన్యమున జరిగింది. కాంగ్రెసు సభ్యులను విరివిగా చేర్చింపవలసిన అవసరాలనుగూర్చియు, తాలూకాలో కాంగ్రెసు ప్రచారమును గూర్చియు సభ్యులందరు ఇష్టాగోష్ఠి కావించుకొన్నారు.

సమావేశానికి సభ్యులందరు రావలసినదిగ నోటీసులు పంపియూ, స్వయముగా చెప్పియూ ఊరియందుండియే పథకు రాసుండిన సభ్యుల ప్రత్యేక సమావేశము నిరసించుచు వారి విషయమున అవసర చర్యలు ముచ్చుకోవలసినదిగ అధ్యక్షులకు అధికారమిచ్చుచు తీర్మానించారు.

తిరుత్తనియందు ట్రంకు టెలిఫోను పెట్టవలసినదిగను, ఇటీవల పడిన కొద్ది పాటి వర్షమును ఆధారముగా తీసికొని తాలూకాలో జరుపుతూ వున్న కలవు నివారణ కార్యాలను నిలిపి వేయకుండా కొనసాగింపవలెననియు, తిరుత్తని తాలూకా ఈవాడు క్షామపీడిత ప్రాంతమై దుర్భరావస్థయందున్నందున బావులు పగిరాలకు విరివిగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయింపవలెననియు, ఉన్న సరఫరాలను తగ్గింపరాదనియు పోస్టులు అధికారులను, మదరాసుప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానాలు చేశారు. (స్వ. వి.)

కొరియాలో మిత్రసేనల నష్టాలు

హాంకాంగ్, జూన్ 28: ఇప్పటికి కొరియాలో 8,25,470 మంది సమితి సైనికులు ఉద్యోగులు చనిపోవటం, గాయపడటం, కైదు కావటం జరిగిందని న్యూచైనా వార్తాసంస్థ ఉత్తర కొరియన్ సైన్యప్రకటనను నేడు ఉదహరించింది. ఇందులో 1,85,885 మంది దక్షిణ కొరియన్లు, 1,29,945 మంది అమెరికన్లు 7445 మంది బ్రిటిష్‌వారు, మిగిలినవారు ఇతరులు.

తూర్పు జర్మనీకి తిరిగి జలమార్గ సౌకర్యం

బెర్లిన్, జూన్ 28 25 పైన్లనిడిని కల పారెట్ కాలువ నేడు నీళ్ళతో నిండి, తూర్పు జర్మనీలో ప్రధాన జల రవాణాదారిగా రూపు దాల్చింది దీనితో తూర్పు జర్మనీ రవాణా సౌకర్యాలు విపులంగా పశ్చిమ జర్మనీమీద ఆధారపడి వుండవలసిన అవసరం తీరిపోయింది

కాశ్మీరు సంస్థానం సంపూర్ణంగా ఇండియాలో లీనం కావాలని కోరుతూ హిందూమహాసభ జనసంఘాలకు పెందిపడాలు జూన్ 26 న న్యూఢిల్లీలో పార్లమెంటు భవనంవద్ద ప్రదర్శన జరిగిస్తున్న దృశ్యం.

చిత్తూరు మండల పండిత సంఘం

కార్యవర్గ సభ్యుల సమావేశం

తిరుత్తని, జూన్ 24: చిత్తూరు మండల ఉపాధ్యాయ పండిత సంఘ కార్యవర్గసభ్యుల ప్రథమ సమావేశం మొన్నటిదినం పుత్తూరులో శ్రీ విద్వాన్ ఆర్ శ్రీనివాసరావుగారి యాజమాన్యమున జరిగింది.

అన్ని ప్రాంత్యములనుండి కార్యవర్గసభ్యులు విచ్చేసియుండిరి మండల పండిత సంఘ భవిష్యత్కార్య క్రమమునుగూర్చి చర్చించుచు సంఘసభ్యులనుండి చందాలు, విరాళములు వసూలు చేయుటకు ప్రతినిధివర్గమును నియమించుచు పండిత సంఘమునకు శాశ్వతిక కార్యనిర్వహణమునకుగాను తిరుపతి దేవస్థానం హైస్కూలు ప్రధానాంధ్ర పండితులు విద్వాన్ కె. శివరామయ్యగారిని సహాయ కార్యదర్శిని నియమించుచును, ఎస్. జి. ఓ లతో సమాలోచన కావించి ఉపాధ్యాయుల విద్యలకుగూడ పాఠశాల శీతకుల విషయములో సౌకర్యములు కలిగించిన మదరాసు ప్రభుత్వమును అభినందించుచును తీర్మానములు గావించారు సభలో విద్వాన్ యం. పదాశివరెడ్డి, విద్వాన్ యం. వెంకటరాజు, పండితి బూదూరు రామానుజులెడ్డి, విద్వాన్ కె. శివరామయ్య మున్నగు పండితులు సంఘాభివృద్ధి కవసరమగు సూచనలు చేశారు. సభికులచ్చిన పండితులందరకు విద్వాన్ శ్రీనివాసరావుగారు సత్కారం జరిపించారు. (స్వ. వి.)



మధ్యప్రదేశ్ గవర్నరుగా నియమితులైన డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారికి మద్రాసు మేయర్, మంత్రులు, న్యాయమూర్తులు ఇతర ప్రముఖులు జూన్ 28 న తేసిన విందు సందర్భంలో తీసిన చిత్రం.

మీ ఉద్యోగధర్మాలను మీరు సక్రమంగా నిర్వర్తించండి

విజయవాడలో దక్షిణ రైల్వే స్టేషన్ మాస్టర్ల సభ: అధ్యక్షుడు వీరాస్వామినాయుడుగారి ఉద్బోధ

(‘ఆంధ్రపత్రిక’ విలేకరి)

విజయవాడ, జూన్ 30: దక్షిణ రైల్వే స్టేషనుమాస్టర్ల, అసిస్టెంటు స్టేషనుమాస్టర్ల ప్రత్యేక సమావేశం నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభమయింది. (ఈ సమావేశం వివరాలను సంగ్రహంగా నిన్నటి ఆంధ్రపత్రిక ప్రకటించింది.)

అధ్యక్ష ప్రసంగం

ఈ ప్రత్యేక సమావేశమునకు అధ్యక్షత వహిస్తూ శ్రీ యం. వీరాస్వామి నాయుడుగారు (ఇండియన్ నేషనల్ రైల్వే వర్కర్సు ఫెడరేషనువర్కింగు ప్రసిడెంటు) ఇలా అన్నారు:

"వయోజన ఓటింగుపద్ధతిన భారీ ఎత్తున జేశంలో ఎన్నికలు జరిగి మారిన ప్రభుత్వము జేశమును పాలించుచున్న సమయంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశము ప్రధాన రైల్వేస్టేషనుమాస్టర్లు, అసిస్టెంటు స్టేషనుమాస్టర్ల కుచాలకాలంగా జరుగుతున్న అన్యాయాల నివృత్తికి చేయబడుతున్న ప్రయత్నాలలో, ఒక ప్రత్యేక, ప్రముఖస్థానము ఉన్నది."

వీరికి జరుగుతున్న అన్యాయములను నివారించు ప్రయత్నములో తీసుకొనబడిన చర్యలను సమీక్షిస్తూ సదరన్ రైల్వే ఎంప్లాయీస్ ఎసోసియేషనువారు ఈ విషయంలో నిరంతర కృషిని చేస్తున్నారని అన్నారు.

తిక్కిన తిరగతులు ఉద్యోగస్తులవలె గాక, స్టేషనుమాస్టర్లు, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లు నిర్వహించవలసిన విధులు వేరుగా యున్నవని అన్నారు.

"స్టేషనుకు సంబంధించినంతవరకు మీరు చిన్న జవరలు మేనేజరులాంటి వారు—కాని చిన్న లేదా—రైల్వేకు సంబంధించిన విధానములను నిర్ణయించుటలో మీకుఎంతమాత్రమూ బాధ్యత కాని సంబంధముగాని వుండదు కాని వానిని అమలుపరుచుటలో పాటినిసమర్థించి ప్రతివారికి చెప్పవలసిన బాధ్యత వుంటుంది. రైల్వేచార్జీ ఎక్కువ అని తోచినప్పుడు, లేక అసౌకర్యము కల్గినప్పుడు ప్రయాణీకులు మీ గదిలోనికి వచ్చి దానికి కారణము, సంజాయిషీ అడుగుతారు. వారికి ఓర్పుతో సమాధానము చెప్పాలి. అది మీదినచర్యలో ఒక భాగము. మీరు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంధానోద్యోగులలాంటివారు. మీ మీ ప్రాంతములలోని ప్రయాణీకులు, వ్యాపారస్థులతో గల నిత్య సంబంధములవలన రైల్వే యెడల వారి అభిప్రాయములను సేకరించి, రైల్వేలు నిజంగా ప్రజోపయోగకరంగా వుండునట్లు చూడవలసిన బాధ్యత మీపై వున్నది," అని శ్రీ వీరాస్వామి నాయుడుగారు అన్నారు.

"దేశంలో రైల్వేలు కిరీటంలో జీవనాణాలవంటివి. స్టేషనుమాస్టర్లు, అసిస్టెంటుమాస్టర్లు వీటికి కవాటములవంటి వారు. మీరు రైల్వేలలోని కాకపోకలను సరియైన మార్గమున, సరియైన సమయమున క్రమబద్ధం చేయనిచో దేశంలో అవ్యవస్థితి ఏర్పడగలదు. కావున దేశ సౌభాగ్యంకొరకు, ప్రజలసౌఖ్యంకొరకు అతి జాగ్రత్తగా మీ విధులను నిర్వహించవలసిన బాధ్యత మీమీద వున్నది. ముఖ్యంగా "కంట్రోళ్లు ఎకానమీ" అనులు వరచబడుతున్న రోజులలో మీ విధులను సక్రమంగా నిర్వర్తించి లక్షలుధార్తులను అధర్మమునకు వెళుకొడకని, దురాశ పరులను బ్లాక్‌మార్కెటుదారులను భారి నుండి రక్షించవలసిన బాధ్యత కూడా మీ మీదనే వున్నది."

ప్రస్తుత కంట్రోలు నేరద్దువలనవారి బాధ్యతలు అధికతరమైనవని, 'ఫ్రీట్రేడు' వలన పూర్తి లాభమును పొందుటకు వర్తకులు ప్రయత్నించెదరని. వారి విధులను సక్రమముగా- ఎప్పటికి కష్టపెట్టక నిర్వర్తించి, కంట్రోలు రద్దును జయప్రదం చేయాలని ఉద్బోధించారు.

తమ స్టేషనులో ఎతైన కలవులో వెళ్ళినప్పుడు, స్టేషను మాస్టర్లు వారి విధులను గూడా నిర్వర్తించ వలెనని, కాని వీరు లేకపోతే పని జరుగదని, రైల్వేలోని ప్రతిశాఖవారికి మీరిపై పెత్తనము చలాయించే అధికారము కలదని అన్నారు.

అన్నింటికి మించి స్టేషనుమాస్టర్లు చేసిన తప్పు చిన్నదైనా, ఒక్కొక్కప్పుడు వందల ప్రాణాలతో చలగాటము వంటిదని. పొరపాటు చిన్నదయినా ఊహించుటకు గూడా వీలు లేకుండా ప్రమాదము, నష్టము సంభవించగలదని హెచ్చరిక చేశారు.

ఇతర తరగతి ఉద్యోగస్తులకు వలెనే వీరికి గూడా సలహాలు, సూచనలు గల పుస్తకములు గలవని, కాని ప్రతి నిమిషము వీరు ఆ పుస్తకములను చూచి తమ విధులను నిర్వహించుట అసాధ్యమని, వీరు ఆ మొత్తము పలహాలను, సూచనలను జ్ఞాపక ముంచుకొనవలసినదేనని, రోజు రోజుకు మార్పులు, చేర్పులతో గూడిన ఈ సూచనలను గుర్తించుకొనుట ఎంతో కష్టమని ఈ విధులకు తోడుగా లెక్కలు-డబ్బు జమా ఖర్చులు, కూడికలు, తీసివేతలు - యిని బాధ్యతతో గూడినవని అన్నారు.

"స్టేషనుమాస్టర్లు, అసిస్టెంటు స్టేషను మాస్టర్ల విధులు ఎంతో బాధ్యతతో కూడినవి. వారికి సామాన్యపౌరునకు వుండవలసిన సౌకర్యములు గూడ ఒక్కొక్కప్పుడు లభించవు. ఒక్కొక్కప్పుడు పల్లెగ్రామములలో, లేక మన్యప్రాంతాలలో, లేక అడవుల మధ్యనో వుండవలసివస్తుంది. తన పిల్లలకు విద్యా, వైద్యసౌకర్యము లంతగా లేక, అడవిజాతుల పిల్లలతో జీవనం గడుపవలసివస్తుంది. మిగతా సాంగరిక ప్రపంచమునకు సంబంధములేక, సాంగరక జీవితములోగల సుఖములకు దోరుకొనక, తన జీవితములోని ఎక్కువ భాగమును ఈ విధంగా వ్యర్థము చేసుకొనవలసివస్తుంది. ఎప్పుడో కలవు మంజూరు చేస్తారు. కాని అక్కడి నుండి 'రిలీవు' చేయుటకు ఎవరు లేరనే కారణములో కొన్ని నెలలు గడుస్తుంది తరచు రాకపోకలు లేకపోవుటవలన బంధుమిత్రులనుండి నిష్ఠూరాలుగూడ సహించవలసివస్తుంది," అన్నారు.

"ఇంతటి బాధ్యతాయుత మైనదున, యిన్ని కష్టములకు గురికావలసి యున్నందున, దీనికి తగువిధంగా వీరి జీతభత్యాలు పుంటవని అనుకొనడం పనాజమే. కాని, ఆ విధంగా లేదు," అన్నారు.

కేంద్ర జేతన నిర్వాయక సంఘము వారు చేసిన సూచనల ప్రకారము వీరికి ఎంతోమాత్రము న్యాయము జరుగ లేదు. తరువాతి పిర్యాటు చేయబడిన పలహా సంఘంవారుకూడా వీరి దుస్థితిని గూర్చి, ఏమియూ చేయలేకపోయారు అని అన్నారు.

తమ తక్కిస్థితిని గూర్చి, వెంటనే తమ పరిస్థితిని బాగుపరచవలసిన అగత్యమును గూర్చి అనేకమారులు విన్నవించబడింది. కాని ప్రయోజనము కూన్యము. కారణం. ఈ ప్రయత్నములన్నీ కట్టుదిట్టముగా చేయబడలేదు. జరుగుతున్న అన్యాయములను రూపుమాపుటకు కేవలము మంత్రులకు మాత్రమే రైల్వేవారికి మెమోరాండములను సమర్పించినంతే మాత్రమున పడిపోదు.

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ ఎసోసియేషనువారు ప్రద్యా రాతమను కష్టములను నివృత్తి చేసుకొనుటకు నిర్ణయించుకొన్నందులకు వారినిఅభినందించుచూ ఈ సంఘమువారు తమసభ్యుల కష్టములను తీర్చుటకు సర్వదా సిద్ధమేనని స్పష్టపరిచారు. స్టేషనుమాస్టర్లు అందరూ ఈ సంఘములో సభ్యులుగా చేరి తమ ప్రయత్నములకు బలము చేకూర్చగలరని ఆశించారు.

తమ ప్రసంగాన్ని ముగిస్తూ కొన్ని పార్టీలు, కొందరు వ్యక్తులు ఈ సంఘాలను తమ స్వార్థమునకు వినియోగించుకొనుటకు చేస్తున్న ప్రచారమును ఖండిస్తూ, అట్టివారికి తావివ్వవలదని హెచ్చరించారు.

"మీరు నిర్వహించవలసిన విధులను సరిగా, సమర్థంగా నిర్వహించినపక్షమే మీ కోర్కెలకు అర్థము ఉంటుంది అప్పుడే వాటిసాధనకు వీలవుతుంది," అని స్పష్టపరిచారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 30

బంగారం-పెండి పేటమార్కెట్టు 1 గరంకు కనకము 1-8 ఎడ్వర్డుపేటమార్కెట్టులోనికి రు. 63 4.0 పెట్టుబంగారపుడం 91 4 0 నూన బంగారు 89.0-0 పేటపెండి తులం 100.0 (కిలో) 160.0.0 పెండి తులం 1-8 1.10.6

పేరుకిసగ (531 నా 1-8 ఎడ్వర్డుపేట గిడంగుల పెండి - పేటమార్కెట్టులో జరిగిన క్రొత్తధరలు రు 135-130

పేటుకనగలూ ఎడ్వుపెండ్ తులా 3% (5 శాతం.) రెడి రు ఫ్యూచరధర 364

పెంగాయ నూనె (87% కొనుట గం

అంబాసూర్యు రు. 27.0.9

పం ఎస్. బ్రాండ్ కత్తు రు 27.0-9

పి .. రు 26 12-9

పి. ఎస్. ఆర్. బ్రాండు రు. 27.0-9

పి ం టు వా ర

"జోగ్యేస్టు" (3 అంబరు) 98.14-10

పొగుర్లకొం 96-10-8

కస్తంగాగ 104-7-10

ఉయ్యూరు రు 98.3-8

పరాన్ నగర్ రు 103 15-9

పి మ్మ ట ధ ర్ల

500 కొనుట గం పాదరి ఒకటి

తరువర్తూర్" రు 365-0-0

పరపాకాపుపేటు" శ్రీనివాసు

సర్కార్ జిల్లాల్లో నేరాలు అరికట్టడానికి పోలీసు ఉద్యోగుల చర్చ

విజయవాడ, జూన్ 29: ఆంధ్రదేశం తీరప్రాంతాల్లో నేరస్థ జాతులు దట్టాన్ని రద్దుచేసిన అనంతరం నేరాలు ఎక్కువ కావడంవల్ల, వాటిని అరికట్టే పద్ధతుల శ్రీ ఏ. కె. కె పంబియూర్ (పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్) అధ్యక్షతలో జరిగిన సభలో చర్చించబడింది

నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు ఈ సభకు హాజరైనారు. ఈనెల 30వరోజుల్లో ఇట్టి సమావేశమే ఒకటి ఏలూరులో జరిగింది

నాన్ గెజెటెడ్ ఉద్యోగులభార్యలు చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వాలోచన

అసెంబ్లీలో ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబు: రవాణాసంఘాల్లో అనధికార ప్రాతినిధ్యవివరణ

మదరాసు, జూన్ 30: మదరాసు అసెంబ్లీసభ యీవారం స్పీకరు శ్రీ కె శివషణ్ముగం పిళ్లగారి అధ్యక్షతనిను సమావేశ మైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయంలో రవాణాశాఖ మంత్రి డా॥ యు. కృష్ణారావుగారు ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రాంతీయ రవాణాయు కమిటీలలో అనధికార సభ్యులకు ప్రాతినిధ్యం లేకుండా చేయాలని వెనుక శాసనసభ్యులే తెలిపిన అభిప్రాయం ప్రస్తుత ప్రభుత్వం యొక్క అభిప్రాయంతో సమానంగా నుండినందున పాధ్యమైనంతవరకు పై కమిటీలలో అనధికారుల మూలమున బయటివారి జక్కిడి తొలగింపదలచి జిల్లాబోర్డు అధ్యక్షులను మాత్రమే కమిటీలలో అనధికారుల తరపున నియమించినట్టు చెప్పారు. రాజకీయంగాను యితర విధములలోను బయటివారి జక్కిడి లేకుండా చేయుటకు యీచర్య గైకొన్నట్లు మంత్రిగారు చెప్పారు కడప జిల్లాబోర్డు అధ్యక్షుడు అనధికారి కాదనియూ తిరుపతి నుండి శ్రీ విశ్వనాథంగారు ప్రశ్నించారు.

జిల్లాబోర్డు అధ్యక్షుడుకూడా అనధికారియే అయినప్పటికి బయటివారి జక్కిడిని పాధ్యమైనంత వరకు లేకుండా చేయుటకే ప్రభుత్వం యిప్పటికి యీ విధంగా తలపెట్టియున్నదని మంత్రిగారు చెప్పారు.

ప్రాంతీయ ట్రాన్సుపోర్టు కమిటీలలో జిల్లా కలెక్టరు జిల్లా పోలీసు సూపర్నెంటు జిల్లాబోర్డు అధ్యక్షుడు ఉంటారని వేరొక ప్రశ్నకు సమాధానంగా వారు తెలిపారు.

శ్రీ కె కృష్ణరావు:- అనధికారులంటే కాంగ్రెసు తరులు అవుతారా?

మ: అలా అర్థం తీస్తే అది అపార్థం తీయడమే అవవలెను.

ఎన్. జి. ఓ. ల విన్నపాలు

యన్. జి. ఓ. ల భార్యలు ప్రభుత్వానికి ఒక విన్నపం అందజేసియున్నారని అవిజ్ఞప్తి గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తోందని ముఖ్య మంత్రి సి. రాజగోపాలాచారిగారు శ్రీ రామలింగం ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ఆ విషయమై ఎన్నాళ్లు ఆలోచన జరుగుతుందని ఒక సభ్యుడు ప్రశ్నించగా విజ్ఞప్తిలో కోరబడిన విషయం వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగిలే సందర్భము కలుగగ గలదు గావున పూర్వాపరాలను ఆలోచించి ఒక నిర్ణయానికి రావటానికి కొన్నాళ్లు పట్టునని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు

ప్ర:-యన్. జి. ఓ. ల పతులు తమ భర్తల తరపున పంపుకొన్న విజ్ఞప్తియే కోర్కెలు తెలిపారు?

ప:-భర్తల జీతాలను పెంచమని కోరారు. యన్. జి. ఓ. ల జీతాలు భత్యాలు కేంద్ర జీతాల కమిటీ సిఫార్సులతో సమానంచేసే పంథాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని శ్రీ పి. వి. కే రావుగారు ప్రశ్నించగా సర్వ విషయాలు ఆలోచనలో వున్నవని సమాధానం తెలుపబడింది.

నూలు ధరల తగ్గింపు

అన్ని రకాల నూలు ధరలు తగ్గించమని రాష్ట్రప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి పంపిందాయని శ్రీ ప్రకాశ కోటయ్యగారు అడిగిన ప్రశ్నకు జవాబు యిచ్చారు. కృష్ణరావుగారు సమాధానం చెబుతూ ఆ విషయమై మదరాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నదని చెప్పారు.

ధరల తగ్గింపు విషయమై యీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంయొక్క సిఫార్సు చేసిందాయని శ్రీ వెంకటేశ్వరులుగారు అడిగగా ఆ సంగతి యింకా ఉత్తర ప్రత్యుత్తరాలలో నున్నందున రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫార్సులను బయటపెట్టడం సబబుకాదని ఆ ప్రశ్న నిరకరంగా తేలిపోయిన తరువాతి తెలుపబడునని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

సమాజ వికాస కేంద్రాలు

అమెరికన్ సహాయ కార్యక్రమం క్రింద, మదరాసురాష్ట్రం సమాజ వికాస కేంద్రాల స్కీములను (1) కర్నూలు కడపకాలువప్రాంతం (2) కోయంబత్తూరు జిల్లాలో గోబిచెట్టిపాళెం, ధారాపురం తాలూకాలు (3) తూర్పుగోదావరి కాకినాడ, రామచంద్రపురం, పెద్దాపురం, విశాఖపురం (5) దక్షిణకనరా (కార్కల్, మంగళూరు, కుందాపూరు) (6) మధుర (నీలకోటై, మేలూరు మధుర) మొదలైన ఆంధ్రదేశములలో అమలుపరుచుటకు ఉద్దేశించియున్నట్లు ముఖ్య మంత్రి గారు శ్రీ ఆర్. వి. స్వామి నాథన్ ప్రశ్నకు బదులుగా చెప్పారు ఈ ప్రాంతాలలో ఉద్యోగం ముఖ్యంగా ఆహారోత్పత్తి ఎక్కువచేసి కుటీరపరిశ్రమలు, విద్య, పారిశుధ్యం ఆరోగ్య వసతులుకల్పించి ప్రజలస్థితిని అభివృద్ధిపరచడమే యనిగూడా వారు వివరించారు. పై సమాజవికాస కేంద్రాల స్కీములపనులు విదేశీయ ఖర్చుతో నిర్వహించబడవని, అమెరికా వారు యీ పనులనిమిత్తం 50 మిలియన్ డాలర్లు ఉచితంగా యివ్వటానికి అంగీకరించి యున్నారని, కేంద్రప్రభుత్వం నిర్మాణానుసారం అమెరికా టెక్నికల్ సలహా మున్న సహాయముతో యీ పనులు ప్రారంభింప బడగలవని మూడేండ్లతరువాత ఈ స్కీముల వ్యయము రాష్ట్రప్రభుత్వమే భరించవలసియుండవని ముఖ్యమంత్రి గారు తెలిపారు. ప్రస్తుతానికిమాత్రం కాంట్రెకరింగ్ వ్యయం కేంద్రం 75% రాష్ట్రం 25% భరిస్తుంది. రెకరింగ్ వ్యయము మొదటి సంవత్సరం కేంద్రం 75% రాష్ట్రం 25% 2.వ సం॥ కేంద్రం 50% రాష్ట్రం 50% మూడవ, సంవత్సరం కేంద్రం 33 1/3% రాష్ట్రం 66 2/3 వంతున భరించగలమని ఆయన తెలిపారు.

అధికోత్పత్తి కమిటీ సిఫార్సులు

(1 వ పేజీ తరువాయి)

ఈ కార్యక్రమం నిమిత్తం ఒక్కొక్క గ్రామంక్రింద సగటున మూడేసి వందల రూ. చొప్పున ఖర్చు చేయవలసి వుంటుందనీ అందులో మూడేసి 50 వంతులు కేంద్రం భరించాలనీ కమిటీ సూచించింది. కేంద్రప్రభుత్వం రేపల్లి మాద ఈ డబ్బును మంజూరుచేయాలి. 10 ఏళ్ళలోగా 4 లక్షల గ్రామాలను ఈ విధంగా అభివృద్ధికి తేవాలనీ, కేంద్ర ప్రభుత్వానికి ఈ పథకాల్లోను కలసి ఈ కార్యక్రమంకింద మొత్తం రెండు కోట్ల రూ. దాకా ఖర్చు కాగలదనీ కమిటీ అంచనా వేసింది.

కొండజాతి ప్రాంతాలకు దగ్గర పడిన ప్రాంతాలకు ఈ కార్యక్రమంలో ప్రముఖస్థానం ఇవ్వాలి. రైతులకు దీర్ఘకాలీనరుణాలు, విరివిగా లభించేటట్టు చూడాలి. ప్రభుత్వం పన్నుల్లోను వీరైనంతవరకు తగ్గించి, సవిధంగా ఆదాయ అయోధనాన్ని పెంచు పారిశ్రామిక అభివృద్ధి నిమిత్తం వినియోగించాలి. దేశంలో ప్రస్తుతం గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు అనేక రకాల అమలు జరుగుతున్నాయి ఈ అన్ని రకాల లోనికి, అమెరికా సహాయంతో నిర్వహించబడుతున్న కార్యక్రమాలకే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

ప్రస్తుతం 'పాంద్ర వ్యవసాయం' సాగించబడుతున్న ప్రాంతాలకు ద్వితీయస్థానం ఇవ్వాలి. చిన్నరకం ఇరిగేషన్ పనుల్ని ప్రభుత్వం చిన్న చూపు చూడక, జాతీని పరిపూర్ణంగా దేశంఅంతటా పెంపొందాలనీ, ఇట్టి పనుల నిర్వహణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు 10 కోట్ల రూపాయలు అదనంగా అప్పు సుంజూరు చేయాలనీ, కమిటీ సిఫార్సు చేసింది.

వ్యవసాయదారు ఉత్పత్తి చేసే ధాన్యాదికాలకు తగినధరలు కలిగేటట్టు చూస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి; ధరలకు ఒక కనీసప్రమాణాన్ని నిర్ణయిస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలి. గొట్టపుబావులు దింపించేముందు, ఆ బావులవల్ల ఫలితాయం ఏమార్గం అభివృద్ధి అవుతుందీ, ఖర్చుకు తగిన ప్రతిఫలం లభిస్తుందా అని జాగ్రత్తగా ఆలోచించి మరీ దింపించాలి." కమిటి ఈ విషయిక భారత ప్రభుత్వానికి త్వరలో సే అందజేయ ఇవగలదని తెలుస్తున్నది.

రాయపురం రాబిన్‌సన్ పార్కులో వ్యవసాయ శాఖామంత్రి డా॥ ఆర్. వాసన్నగారు జూలై 2 వ తేదీ సాయంత్రం 4 గం. లకు వనమహోత్సవ వారాన్ని ప్రారంభింతురు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 30: నేటి మధ్యాహ్నం 3 గంటలకు బొంబాయి కెండి బంగారపు మార్కెట్ ధరలు. కండి (100తు) రు 158-5-0 బంగారం తులం 1-8 రు 89-14-0 పౌండరికి 68-